



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 పేజీలు 10

### మాదకద్రవ్యాల నివారణ

# మనందరి బాధ్యత

## రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : యువత జీవితాలకు ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాల నివారణ సమాజంలో అందరి బాధ్యత అని రాష్ట్ర పర్యాటక, ఆబ్కారీ, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు అన్నారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, మఖ్దూమ్ భవన్, రాజ్ బహదూర్ గౌర్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్య మండలి నిర్వహించిన మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళారూపాల వర్కుషాప్ ను మంత్రి జూపల్లి కృష్ణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజానాట్య మండలి నాటక బృందం మాదకద్రవ్యాల నివారణ మరియు అవగాహన కల్పించడానికి మిగతా 2లో

### నగరంలో పౌర సదుపాయాల పెంపుపై

# ప్రత్యేక దృష్టి

## • మేయర్ గద్వాల్ విజయలక్ష్మి • బంజారాహిల్స్ డివిజన్‌లో రూ.2 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



హైదరాబాద్ , మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పౌర సదుపాయాల పెంపుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. బంజారాహిల్స్ డివిజన్ లో ఎన్ బీ టీ నగర్, ఎమ్మెల్యే కాలనీ, ఎన్ బీ నగర్, మహేశ్వర్ కాంప్లెక్స్ లో రూ.2 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గురువారం శంకుస్థాపన చేశారు. రూ.13 లక్షలతో ఎమ్మెల్యే కాలనీలో చేపట్టనున్న వాటర్ లైన్ అభివృద్ధి పనులు, రూ.10 లక్షలతో ఎమ్మెల్యే కాలనీలో చేపట్టనున్న మురుగునీటి లైన్ పునర్నిర్మాణం , రూ.25 లక్షలతో ఎమ్మెల్యే కాలనీలో చేపట్టనున్న జీహెచ్ఎంసీ పార్క్‌లో యోగా సెంటర్ షెడ్ నిర్మాణం, రూ.29 లక్షలతో ఎన్ బి నగర్ రోడ్ నంబర్ 12 వద్ద చేపట్టనున్న వాటర్ లైన్ అభివృద్ధి పనులు, రూ.42 లక్షలతో మహేశ్వరి టవర్స్, రోడ్ నంబర్ 1 %ు% 12 వద్ద చేపట్టనున్న వాటర్ లైన్ అభివృద్ధి పనులు వీటిలో ఉన్నాయి.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పౌర సదుపాయాలను మరింత అభివృద్ధి చేస్తూనే నగరంలో త్రాగునీటి సరఫరాలో క్షేత్ర స్థాయి అడ్డంకులు, సీవరేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు.యోగ పార్క్ కమ్యూనిటీ ప్రజల ఆరోగ్యాని పెంపొందించుకు ఉపకరిస్తుందని మేయర్ తెలిపారు.కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసి ఆదాయానికి గండి

## • టౌన్ ప్లానింగ్ అధికారులు జేబులు దండుగా ..నిండుతున్నాయా..! • సరూర్ నగర్ ఏసిపి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట.. • అక్రమ నిర్మాణాలపైచర్యలు ఎక్కడా.. అంతా సెటిల్మెంట్లేనా..!





సరూర్ నగర్,మేజర్ న్యూస్ : సరూర్ నగర్ సర్కిల్ ఏసిపి సత్యభామ బాధ్యతారహిత్యానికి జిహెచ్ఎంసికి రావలసిన ఆదాయం కాస్త తను తనతోటి సిబ్బంది అధికారుల జేబుల్లోకి వెళుతుందని స్థానికులు ఆరోపి స్తున్నారు. అక్రమ నిర్మా ణాలపై చర్యలు తీసుకో కుండా ఇంత బాధ్య తారాహిత్యంగా జిహెచ్ఎంసి చరిత్రలోనే ఇంత నిర్లక్ష్యంగా విధులు నిర్వహించే అధికారి ఉండ రు అంటే అతిశయక్తి కాదే మో... స్థానికుల ఫిర్యా దు పక్కన పెట్టి పత్రికల్లో వచ్చిన కథనాలపై కూడా స్పందిం చని అంత నిర్లక్ష్యం ఉన్న ఏకైక అధికారి అంటే సత్యభా మ అంటూ స్థానికులు ఆరోపి ంచడం విస్మయాన్ని కలిగి స్తుంది. ఇంత బాధ్యతా రాహిత్యంగా మిగతా 2లో





### కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా నాలాల్లో

# ఎక్కడి పూడిక అక్కడే ఉంది

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శ



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : మినిష్టర్ రోడ్ లో భారీ వర్షంతో ముంపుకు గురైన కాచి బౌలి, జూలమ్మ టెంపుల్, నల్లగుట్ట ప్రాంతాలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలాల్లో ఎక్కడ చూసినా పూడిక తొలగించిన ఆనవాళ్లు కనిపించడం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ పర్యవేక్షణ లోపమే దీనికి కారణం అని ఆయన మండిపడ్డారు. మున్సిపల్ శాఖ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే ఉన్నందున మిగతా 2లో

## దేశ భవిష్యత్తు, సమాజ నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది : ఎమ్మెల్యే గాంధీ





మియాపూర్,మేజర్ న్యూస్ : సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు.తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు విజ్ఞానాన్ని ప్రసాదించి తీర్చిదిద్దుతాడని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు విజ్ఞానాన్ని ప్రసాదించి తీర్చిదిద్దుతాడని అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారాన్ని నేర్చి ఉత్తమమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు. దేశ భవిష్యత్తు, సామాజ నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్షేత్రస్థాయిలో ఆరోగ్యం-విద్య సమన్వయ కార్యక్రమాలు చేపడితే విద్యార్థులు ఆరోగ్యంగా, విజ్ఞానవంతులుగా ఎదగడానికి తోడ్పడతాయని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ డా.రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన మిరియాల రాఘవరావు,మిరియాల ప్రీతం



చందానగర్,మేజర్ న్యూస్ : చేవెళ్ల మాజీ ఎంపీ డా. గడ్డం రంజిత్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని గురువారం మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతమ్ గురువారం రంజిత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజిత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నామని ఆకాంక్షశించారు.

## చందానగర్ డివిజన్ పరిధిలో వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన రఘునాథ్ రెడ్డి





చందానగర్,మేజర్ న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని,అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి అన్నారు.బుధవారం కురిసిన భారీ వర్షం కారణంగా చందానగర్ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి.దీప్తిశ్రీ నగర్,విశ్వేశ్వర కాలనీ, రెడ్డి కాలనీ తో పాటు పలు కాలనీలు వరద నీటితో నిండిపోయాయి..ఈ క్రమంలో ఆయన వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. స్థానికంగా నెలకొన్న పరిస్థితులు పరిశీలించారు అనంతరం, జిహెచ్ ఎంసి అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భం గా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు వరద నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.. ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు..ప్రజలు వర్షాలు కురిసే సమయంలో బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ప్రతిష్టాత్మక అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం



రవీంద్ర భారతి మేజర్ న్యూస్ 18 : అంతర్జాతీయ అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమైఖ్య సంస్థ 24వ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల ప్రతిభావంతులకు ఏటా ప్రదానం చేసే అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తుందని సంస్థ జాతీయ అధ్యక్షులు డా.గణగళ్ళ విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్య, వైద్యం, విధి నిర్వహణ, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, నృత్యం, క్రీడలు,కళలు, సాహిత్యం, చిత్రలేఖనం, శాస్త్రీయ సంగీతం (నాదస్వరం, డోలు, సాక్సోఫోన్, గాత్రం) ఆధ్యాత్మికం, ఉపాధి కల్పన తదితర రంగాల్లో ప్రతిభ కలిగిన ప్రముఖులు చిన్నారులు అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే ఎంపిక ప్రక్రియలో భాగంగా రాష్ట్రస్థాయి ఆంధ్రరత్న, తెలంగాణ రత్న, అవార్డులతో పాటు పదిమంది అత్యుత్తమ ఉపాధ్యాయులకు జాతీయస్థాయి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, ఇతర రంగాల్లో సేవలు అందించిన పదిమందికి నేషనల్ బెస్ట్ సిటిజెన్ తో పాటు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డులను అందజేయనున్నారు. ఆసక్తి, ప్రతిభ ఉన్నవారు తమ దరఖాస్తులను సెల్ నెంబర్ 9391379903 నెంబర్ కు అక్టోబర్ ఆరవ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఎంపికైన వారికి అక్టోబర్ 20 సోమవారం నాడు హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో అవార్డులను ప్రధానం చేయనున్నామని డా.గణగళ్ళ విజయ్ కుమార్ తెలిపారు.

# మాదకద్రవ్యాల నివారణ మనందరి బాధ్యత

**మొదటి పేజి తరువాయి :**

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల వద్ద తమ కళారూపాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఈ సమస్యను ఎదుర్కోవడంలో కళాకారులూ కీలక పాత్ర పోషించాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని వసతులు, సౌకర్యాలతో నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. దీనిపైనా ప్రజలలో చైతన్యం కల్పించే దిశగా విధినాటకాలను, కళారూపాలను ప్రదర్శించాలని తెలంగాణ ప్రజానాట్య మండలి కళాకారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ప్రభుత్వ వైద్యం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ద్రుష్టి కేంద్రీకరించారని అన్నారు. ప్రజలు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలు కావద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని కోరారు. అంతకు ముందు ప్రజానాట్య మండలి కళాకారులూ ప్రదర్శించిన ఎంజాయ్ పేరుతో గంజాయి వద్దురా ! మరియు కార్పొరేట్ వద్దురా ప్రభుత్వ ఆసుపత్రులు ముద్దురా ! అనే రెండు విధి నాటకాలను మంత్రి జూపల్లి కృష్ణ రావు తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేణి శంకర్, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. ఛాయాదేవి, సమితి సభ్యులు మరుపాక అనిల్ కుమార్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి. స్టాలిన్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కె. లక్ష్మి నారాయణ తోపాటు పలువురు కళాకారులూ పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసి ఆదాయానికి గండి

**మొదటి పేజి తరువాయి :**

ప్రభుత్వ అధి కారులు ఉంటే ప్రభుత్వానికి నష్టమే తప్ప కనీస లాభం లేదని అక్రమ నిర్మాణాలను కట్టడి చేయకుండా కొత్త కొత్త కథలు చెబుతూ ఉన్నత అధికారుల అనుమతులు కావాలి అంటూ కొత్త కథలు చెప్పడం పై స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇవ్వరు చర్యలు తీసుకోరు కేవలం అంతర్గతంగా సెటిల్మెంట్ చేసుకుంటారని కిందిస్థాయి సిబ్బంది అధికారులతో మామూళ్లలో వాటాలు తీసుకొని తన పేరు బయటకి రాకుండా ఏసిబి అధికారులకు దొరకకుండా చాకచక్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో కొత్తపేట, ఆర్.కె పురం డివిజన్ ల లో నిబంధనలు అతిక్రమించి వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు అరికట్టడంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ విఫలమవుతున్నారు. నామమాత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఏకంగా అనుమతులు లేని నిర్మాణాలు చేసిన పట్టించుకోవడం లేదంటే ఎంత దండుకున్నారో అర్థం చేసుకోవచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు. పటిష్టమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా విఫలమవుతుందడానికి స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరును బట్టి అర్థమవుతుంది

# కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా నాలాల్లో ఎక్కడి పూడిక అక్కడే ఉంది

**మొదటి పేజి తరువాయి :**

నాలాల్లో పూడిక తొలగింపు విషయంలో పూర్తిస్థాయి సమీక్ష జరిపారు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. పూడిక తొలగింపుకు సంబంధించి ఇచ్చిన మంజూరు, జరిగిన పనుల తీరు పై క్షేత్రస్థాయిలో నివేదికలు తెప్పించుకుంటే వాస్తవాలు వెల్లడి అవుతాయని ఆయన చెప్పారు. వర్షాలు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి చేయడం కాదని, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉన్నదని అన్నారు.

**అధికారుల నిర్లక్ష్యం..ప్రజలకు అవస్థలు..**

భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ హైడ్రా, జిహెచ్ఎంసి అధికారులు అవసరమైన జాగ్రత్తలు చేపట్టని కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో రాంగోపాల్ పేట డివిజన్ లోని మినిస్టర్ రోడ్ లో గల కాచిబౌలి, నల్లగుట్ట, జూలమ్మ దేవాలయం తదితర ప్రాంతాలు ముంపుకు గురై ఇండ్లలోకి నీరు చేరాయి. గురువారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో కలిసి పర్యటించి బాధితులను పరామర్శించి అండగా ఉండి ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. ఇంకా పలు ఇండ్లలో వర్షపు నీరు ఉన్నది. రోడ్లు బురదమయంగా ఉన్నాయి. రాత్రంతా తాము జాగారం చేశామని ఆయా ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే కు విన్నవించారు.

కాచి బౌలి లోని నాలాను పరిశీలించగా అందులో ఉన్న వ్యర్థాలను చూసి ఎందుకు పూడిక తొలగించలేదని అధికారులను ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో పూడిక తొలగించకపోవడం వలనే నీరు సక్రమంగా వెళ్లక సమీపంలో ఉన్న ఇండ్లలోకి, కాలనీలలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. వెంటనే నాలాలో పూర్తిస్థాయిలో పూడిక తొలగించేలా చర్యలు తీసుకోవాలని, నాలాకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నాలా కు సమీపంలో చెత్త కుప్పలు కనిపించగా, తరలించే విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని శానిటేషన్ అధికారిని ప్రశ్నించారు. వర్షాకాలంలో చెత్తను తొలగించకుండా ఉంచితే ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డిసి డాకు నాయక్, ఈ ఈ సుబ్రహ్మణ్యం, డి ఈ మహేష్, శానిటేషన్ డి ఈ వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, ఆంజనేయులు, మహేష్ యాదవ్, మహేందర్, అరుణ్ భట్, గణేష్, చంద్ర ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## - కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వినా యక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సూచించారు. గురువారం వినాయక్ నగర్ యుపీహెచ్ సీ లో మహిళ పోషణోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ పోషణను చూసుకుంటూ, తమ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తుంటారని తెలిపారు. మీపై కుటుంబం ఆధారపడి ఉన్న పుడు మీ ఆరోగ్యం పట్ల కూడా తగిన శ్రద్ధ తీసుకోవా లని సూచించారు. ముఖ్యంగా మహిళలు బలవర్ధకమైన తీసుకుని ఆరోగ్య వంతంగా ఉండాలన్నారు. యుపీహెచ్ సీ లో మెరుగైన వైద్య సేవలు లభ్యమవుతున్నాయని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ను శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్వేత, యుపీ హెచ్ సీ డాక్టర్ భవన్, యుపీహెచ్ సీ డాక్టర్ బాబన్న లు మహిళలకు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ మహిళలు,గైనిక్, మెనోపాజ్ సమ స్యలున్న మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వ హించి తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మహిళ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ జ్యోతిర్మయి, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, జగదీష్ చారి, సాయిసురేష్, మల్లేష్ యాదవ్, గోపాల్ యాదవ్,సాయి, తదిత రులు పాల్గొన్నారు

# ఈనెల 20 నుండి కూకట్ 4 బతుకమ్మ వేడుకలు ప్రారంభం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి సంవత్సరం కూకట్ పల్లిలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత వైభవంగా బతుకమ్మలను ఆడపడుచుల ఆటపాటల నడుమ ఘనంగా పూజించి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయటం అనే వేడుకలు కూకట్ పల్లి తో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల వారికి కన్నుల పండుగల దర్శనం ఇస్తాయి. ఇట్టి కార్యక్రమం యావత్తు రాష్ట్రంలోనే అమావాస్యకు ఒక్కరోజు ముందుగా అనగా 20వ తేదీ నుండి సాయంత్రం 5 గంటలకు కూకట్ పల్లి గ్రామం హనుమాన్ దేవాలయం వద్ద భారీగా బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయి. ఇక్కడ బతుకమ్మ ఆడిన తరువాత రోడ్డు అవతలి వైపున పి.ఎన్.యం. స్కూల్ నందు బతుకమ్మ ఆడి రంగాధాముని చెరువులో బతుకమ్మలు నిమజ్జనం చేస్తారు. 20 తారీకున మొదలుకొని 9 తొమ్మిది రోజులు పాటు ఘనంగా వేడుకలు జరుపుకొని ఈ నెల 29 సోమవారం సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. 29 సోమవారం రోజున సద్దుల బతుకమ్మ సంబరాలను కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుంది. రంగాధాముని చెరువు (ఐ.డి.ఎల్) కట్ట పై ప్రత్యేక ఏర్పాట్ల నడుమ వేలాది మంది హాజరై బతుకమ్మలను ఘనంగా ఆటపాటలతో పూజించి నిమజ్జనం చేస్తారు. అత్యంత వైభవోపేతంగా ఆకట్టుకొనేలా అలంకరించిన బతుకమ్మలకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులను కూడ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదగా అందచేయటం ఆనవాయితిగా వస్తుంది. బతుకమ్మ వేడుకలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నాట్య ప్రదర్శనలు వంటి అదనపు కార్యక్రమాలతో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈనెల 20వ తేదీన బతుకమ్మ పండగ ప్రారంభం 21న పెద్దల అమావాస్య, 27న అట్ల బతుకమ్మ, 28న అలిగిన బతుకమ్మ, 29న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న విజయదశమి వేడుకలు షమీ పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కూకట్ పల్లి విజయదశమి బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# తెలుగు సినీ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

జూబ్లీహిల్స్ , మేజర్ న్యూస్: తెలుగు సినీ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ 2025%-%2027 రెండేళ్ల కాలానికి ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. నామినేషన్ దాఖలు 22 సెప్టెంబర్ 2025 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఫెడరేషన్ ఆఫీసులో స్వీకరిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ ఉపసంహరణ 23 సెప్టెంబర్ 2025 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు. తుది జాబితా 24 సెప్టెంబర్ 2025 మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు విడుదల అవుతుంది. ఎన్నికలు 28 సెప్టెంబర్ 2025 ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడతాయి. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు లెక్కింపు పూర్తిచేసి ఫలితాలు ప్రకటిస్తారు. ఎన్నికల్లో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, ఖజాంచి తదితర పదవుల కోసం పోటీ ఉంటుంది. నామినేషన్ ఫీజు రూ.3,000గా నిర్ణయించారు. 2023, 2024 సంవత్సరాల సభ్యత్వ ఫీజులు క్లియర్ చేసిన సభ్యులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుందని యూనియన్ స్పష్టం చేసింది

# ప్రేమకు పరాకాష్ట-నాటక ప్రదర్శన!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రవి అండ్‌రవి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ 66వ వార్షికోత్సవం ను పురస్కరించుకుని ప్రేమకు పరాకాష్ట -నాటిక ప్రదర్శన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. రచయిత, దర్శకుడు మాదుగుల కృష్ణమోహన్‌పుట్టినరోజు ను పురస్కరించికుని కూడా ఈ ప్రదర్శన జరగడం విశేషం.మాదుగుల కృష్ణమోహన్, జి.మనుప్రియ, చీమ‌పల్లి నాగరాజు, ఎంవీవీ సత్యనారాయణ, బలో ని రమేష్‌గౌడ్,.ఓలేటి శ్రీనివాసాచార్యులు ఈ నాటికలో నటించారు. ఎంవీఎస్‌ఫణీందర్, ఎంవీ సాయిపవన్ పాల్గొన్నారు. నటి జి.మనుప్రియకు రూ. 5వేల పారితోషకాన్ని రచయిత మాదుగుల కృష్ణమోహన్ ప్రదానం చేయడం విశేషం!! సిహెచ్ .త్రినాథ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 350వ ప్రదర్శనగా ఈ నాటికను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. పీవీఎం కృష్ణారావు, జంగయ్యగౌడ్ పాల్గొన్నారు. నాగేశ్వరరావు సభాధ్యక్షత వహించారు.

# హ్యాపీనెస్ కోసం పరుగు 2025

## ఒక మంచి రేపటి కోసం పరుగెత్తండి

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నెక్సస్ సెలెక్ట్ మాల్స్ గర్వంగా మూడవ ఎడిషన్ 'రన్ ఫర్ హ్యాపీనెస్' కు ఆతిథ్యం ఇస్తోంది. ఆరోగ్యాన్ని ఒక లక్ష్యంతో కలిపే ఈ సామాజిక ఉద్యమం ఈ సంవత్సరం ఆరు నగరాల్లో రన్ ఫర్ కాజ్ జరుగనుంది . ఈ నెల సెప్టెంబర్ 28, ఆదివారం ఉదయం 5:30 గంటల నుండి, నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో ఈ రన్ ప్రారంభమవుతుంది. రన్ ఫర్ హ్యాపీనెస్ కేవలం ఒక ఫిట్‌నెస్ ఈవెంట్ మాత్రమే కాదు, ఇది ఒక పిలుపు. అన్ని వయస్సుల వారు, అన్ని వృత్తుల వారు ఆరోగ్యకరమైన, చురుకైన జీవనశైలిని అలవరచుకోవాలని, ఒకటిగా కలిసి మార్పు తేవాలని ఇది ప్రేరేపిస్తుంది. రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చిన మొత్తం నిధులు బీయింగ్ సోషల్ %-% ఒక కొత్త ప్రారంభం అనే సంస్థతో భాగస్వామ్యంలో సామాజిక సేవ కార్యక్రమం . అంటే, ప్రతి అడుగు ఒక మంచి రేపటిని నిర్మించడంలో భాగం అవుతుంది. ఈ కార్యక్రమం నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ఆపరేషన్స్ అధ్యక్షుడు జయేన్ నాయిక్ మాట్లాడుతూ "నెక్సస్‌లో, మేము మా మాల్స్‌ను కేవలం షాపింగ్ ప్రదేశాలుగా కాకుండా, సమాజంపై ప్రభావం చూపించే వేదికలుగా భావిస్తాము. రన్ ఫర్ హ్యాపీనెస్ అనేది ప్రజలను కలిపి ఆరోగ్యం, చేర్పు, సామాజిక బాధ్యతను జరుపుకునే మార్గాలలో ఒకటి. ఈ సంవత్సరం, వేలమంది వివిధ నగరాల నుండి చేరడం చూసి, ప్రతి అడుగు మనకంటే గొప్ప కారణాన్ని మద్దతు ఇస్తున్న ఒక ఉద్యమంగా ఈ రన్ మారడం మాకు గర్వకారణం." అని జయేన్ అన్నారు. అనుభవజ్ఞులైన రన్నర్లు, ఫిట్‌నెస్ ప్రియులు, మొదటిసారి పాల్గొనేవారు %-% అందరికీ ఈ రన్ ఆహ్వానిస్తుంది. ఇది ఒక మంచిని తిరిగి సమాజానికి ఇవ్వడానికి ఒక అహ్వానం. రిజిస్టర్ అవ్వండి: బల్క్ బుకింగ్‌ల కోసం: 9620961824 / 9985411876 కార్యక్రమ వివరాలు, రన్ ఫర్ హ్యాపీనెస్ 2025 నెక్సస్ హైదరాబాద్ మాల్ ఎప్పుడు: ఆదివారం, సెప్టెంబర్ 28, ఉదయం 5:30 నుండి.


# రౌండ్ టేబుల్ సమావేశం




హైదరాబాద్ విమోచన దినోత్సవం ను పురస్కరించుకుని ఎస్వీకే బాగ్‌లింగంపల్లిలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బండారుదత్తాత్రేయ(మాజీ గవర్నర్)ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పి.కరుణ, సీహెచ్ విద్యాసాగర్‌రావు మాజీ గవర్నర్, ప్రొ.తిరుపతి రావు ఓయూ పూర్వ వీసీ, ప్రొ.మురళీమనోహర్, డా.వకుళాభరణం, డా.మనోహర్‌రెడ్డి, విఠల్‌రావు ఆర్యా.పాశం యాదగిరి, .కప్పరప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

### సుంకరి సత్తయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

దుండిగల్ మేజర్ న్యూస్ ఇటీవల మరణించిన శంభీపూర్ నివాసులు సుంకరి సత్తయ్య (ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పెద్దనాన్న) దశదినకర్మ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణ రావు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలమల్లులు పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.



BEFORE THE CHAIRMAN MOTOR VEHICLE ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM- II ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT
AT : HYDERABAD.
M.V.O.P. NO. 23 of 2025
BETWEEN:
Kaumudi Jaiswal ...CLAIMANT
AND
Shivarathri Raju and 2 others ...RESPONDENTS
To:
ShivarathriRaju S/o. Shivarathrillaiah, R/o. H.No. 3-5-24/N/430, Navodaya Nagar, Meerpet, Moula Ali, Malkajgiri, MedchalMalkajgiri District.
...Respondents No.1.
NOTICE
PLEASE TAKE NOTICE that the above said Petitioner has filed the Motor accident Case against you No.1 i.e. Respondent No.1 and this Hon'ble court has ordered for service of notice to you i.e. Respondents No.1 herein. The above case is posted for your appearance on 17-10-2025 at 10-30 AM either in person or through an Advocate, failing which the matter will be decided exparte.
// BY ORDER OF THE COURT //
SK SUBHAN JAVEED,
ADVOCATE,
R/o. Flat No:402, Keerthi Enclave, Hyderguda, Hyderabad.TS.
Cell No:9849117697

సూర్య
www.suryaa.com
శుక్రవారం
19 సెప్టెంబర్ 2025

# ముందస్తు చర్యలతో తప్పిన ముప్పు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

## వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని అధికారులను అప్రమత్తం చేయడంలో ముంపు ప్రాంతాల్లో ఎటువంటి ప్రమాదపు సంఘటనలు జరగలేదని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమయమైన ముంపు ప్రాంతాల్లో గురువారం అధికారులతో కలిసి పరిశీలించి యుద్ధప్రాతిపదికన చేపట్టవలసిన పనులపై సమీక్షించారు. హైడ్రా, జిహెచ్ఎంసీ, జలమండలి, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందితో ప్రధాన రహదారులపై నిలిచిన వరద నీటిని నాలా లోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు.హుడా ట్రేడ్ సెంటర్ లో పలు అపార్ట్మెంట్ సెల్లార్ లన్ని వరద నీటితో మునిగిపోవడంతో తక్షణమే సంబంధిత అధికారులను పిలిపించి నీటిని తొలగించే చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం వరదనీరు నిలిచిపోతుండగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సహకారంతో సమస్యను పరిష్కరించి నిన్న కురిసిన అతి భారీ వర్షానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నీటి ప్రవాహం లేకుండా వాహనాదారులకు, పాదచెరులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముంపు ప్రాంతాలకు వరద నీరు ప్రవాహం వల్ల ఎటువంటి హాని జరగకుండా తగు ప్రణాళికలు చేపట్టినట్టు తెలిపారు.

# ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

## విశ్వకర్మ భగవాన్‌కు మహా ఆర్తి - ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరాచారి





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘ భవనంలో బుధవారం విశ్వకర్మ సంఘం అధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవా నుని యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. యజ్ఞ మహోత్సవం సందర్భంగా ఉదయం ధ్వజారోహణ, జ్యోతి ప్రజ్వలన, శ్రీమహా గణపతి పూజ, విశ్వకర్మ భగవానుని యజ్ఞం, ఊరేగింపు, మహానై వేద్యం, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని ఒక గ్రాము బంగారంతో కూడిన 5కిలోల లడ్డు వేలంను నిర్వహించగా కన్నోజు భరత్ చారి 37 వేల నూట పదహారు రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గోపాలపురం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరాచారిలు మాట్లాడుతూ.... యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని సంఘ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ యజ్ఞ మహోత్సవంలో స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర, సంఘ ఉపాధ్యక్షుడు కటకం చక్రపాణి, కోశాధికారి బోనాల శ్రీనివాస్, సంఘ పెద్దలైన హైకోర్టు న్యాయవాది పలాసగిరి క్రిష్ణ, వ్యాపారవేత్త బుధారం సుధాకర్ చారి, అడ్వకేట్ రాగి విక్రమ్, కార్యవర్గ సభ్యులు, కుల పెద్దలు, సంఘం సభ్యులు పెద్దఎత్తున ఈ మహోత్సవంలో పాల్గొన్నారు.

# భారత ఫార్మా అమెరికా తయారీ వైపు నడక




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అమెరికాకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఐకాన్ మరియు సీఐఐ తెలంగాణ సంయుక్తంగా తమ తొలి మహాసభ "ఫార్మికాన్" ను విజయవంతంగా నిర్వహించాయి. "అమెరికా ఆధారిత తయారీ దిశలో ముందుకు సాగే మార్గం" అనే ప్రధాన అంశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పరిశ్రమ పెద్దలు, పాలనాధికారులు, వ్యాపార వేత్తలు పాల్గొన్నారు. ప్రారంభంలో మాజీ ఛైర్మన్ సీఐఐ తెలంగాణ సంజయ్ సింగ్ , సీఐఐ తెలంగాణ ఫార్మా %ఌ% జీవవిజ్ఞాన విభాగం కన్వీనర్ చక్రవర్తి ఏవీపీఎస్ ప్రసంగించారు. భారత ఫార్మా రంగం గ్లోబల్ స్థాయిలో నిలదొక్కుకోవడానికి వ్యూహాత్మక అనుసరణ, సహనశీలత అత్యంత అవసరమని వీరు స్పష్టం చేశారు. ఐకాన్ సంస్థ వ్యవస్థాపకుడు, ప్రధాన అధికారి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ "ఐకాన్‌కు ముప్పై ఏళ్ల అనుభవం ఉంది. ఇప్పటి వరకు 300 మిలియన్ డాలర్ల విలువైన ప్రాజెక్టులు, 200కుపైగా సైట్లు, ఒక మిలియన్ చదరపు అడుగులకుపైగా సదుపాయాలు పూర్తి చేశాం. జీవవిజ్ఞాన రంగంలో భూమి సేకరణ నుండి నిర్మాణం, రూపకల్పన, ఆపరేషనల్ సహాయం వరకు సమగ్ర పరిష్కారాలు అందిస్తున్నాం" అని అన్నారు. తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు సంకినేని మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి ఫార్మా, మెడ్‌టెక్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ కృషిని వివరించారు.ఈ సందర్భంగా ఐకాన్ సీఐఐ సంయుక్తంగా, హెల్త్ ఆర్క్ సహకారంతో రూపొందించిన "భారత ఫార్మా అమెరికా ఆధారిత తయారీ వైపు మార్పు" అనే శ్వేతపత్రం విడుదలైంది. ఇందులో అమెరికా పాలసీల ప్రభావం, బయోలాజిక్స్, ఇంజెక్టబుల్స్ రంగాల్లో అవకాశాలు, గ్లోబల్ పోటీ వేదికలో భారత స్థానం వంటి అంశాలు ప్రస్తావించబడ్డాయి. "అమెరికా ఆధారిత తయారీ దిశలో ముందుకు సాగే మార్గం" భారత సంస్థలు పెట్టుబడుల సమయంలో ఎదుర్కొనే అవకాశాలు, సవాళ్లు చర్చించబడ్డాయి."ఎందుకు తయారీ మరింత కీలకం" ప్రపంచ రాజకీయ మార్పులు, అమెరికా విధానాలు, బయోఫార్మా పెట్టుబడులు తయారీ వ్యూహాలపై చూపుతున్న ప్రభావం చర్చించబడింది.ముగింపు ప్రసంగంలో చక్రవర్తి ఏవీపీఎస్ మాట్లాడుతూ "భారత ఫార్మా ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. సరైన సమయంలో అమెరికా ఆధారిత తయారీలో పెట్టుబడులు పెడితే, ప్రపంచ జీవవిజ్ఞాన సరఫరా గొలుసులో వృద్ధి, విశ్వాసం, పోటీతత్వాన్ని సాధించగలదు" అన్నారు.

## నారాయణగూడ ఇన్‌స్పెక్టర్‌గా ఎం. సైదేశ్వర్ బాధ్యతల స్వీకారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ నూతన ఇన్స్పెక్టర్ గా మేడిశెట్టి .సైదేశ్వర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న తాను బదిలీల్లో భాగంగా నారాయణగూడ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ యు. చంద్రశేఖర్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ కు బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ ,శాంతి భద్రతల పరిరక్షణ కు కట్టుబడి ఉంటారని పేర్కొన్నారు.

## భారత్ నిర్మాణ రంగం వేగంగా విస్తరణ

జూబ్లీహిల్స్, మేజర్సె న్యూస్: భారత్ నిర్మాణ రంగం వేగంగా విస్తరిస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ నిర్మాణ రంగం 12 శాతం వృద్ధితో దూసుకుపోతుందన్నారు. హైదరాబాద్‌లోని హయత్ ప్యాలస్ లో ప్రముఖ బీ2బీ ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఇన్ఫోర్మా మార్కెట్స్ ఇండియా ప్రత్యేక మీడియా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో 'వరల్డ్ ఆఫ్ కాంక్రీట్ ఇండియా 2025' 11వ ఎడిషన్‌కు నాంది పలికారు. ఈ సందర్భంగా ఇన్ఫోర్మా మార్కెట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగం ఈ రౌండ్టేబుల్‌కు సరైన వేదికగా నిలుస్తున్నాయన్నారు. పరిశ్రమ నాయకులు, ఆవిష్కర్తలు, నిపుణులు మార్కెట్ ధోరణులపై చర్చించనున్నారని తెలిపారు. జియోపాలిమర్ కాంక్రీటు వంటి సుస్థిర పరిష్కారాలను అన్వేషించనున్నారని చెప్పారు. ఇన్ఫోర్మా మార్కెట్స్ ఇండియా సీనియర్ గ్రూప్ డైరెక్టర్ రజనీష్ ఖట్టర్ మాట్లాడుతూ భారతదేశం నిర్మాణ రంగంలో తన పూర్తి సామర్థ్యాన్ని ఆవిష్కరించే దిశగా అడుగులు వేస్తోందన్నారు. సమగ్రతతో కూడిన సుస్థిరమైన మౌలిక సదుపాయాలను నిర్మించే గ్లోబల్ సూపర్ పవర్‌గా భారత్ అవతరించుతోందని చెప్పారు. రోబొమాటిక్ ప్రీకాన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ కే కోసరాజు మాట్లాడుతూ నీటి తర్వాత ప్రపంచంలో అత్యధికంగా వాడే పదార్థం కాంక్రీట్ అన్మారు. ఇది భారత దేశ మౌలిక వసతుల వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. జిందాల్ పాంథర్ సిమెంట్ సీఈఓ రోహిత్ వోరా మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమ గణనీయమైన మార్పులను చూస్తోందన్నారు. ఇందులో సస్టెయినబిలిటీ, ఇన్నోవేషన్ ప్రధాన కేంద్రంగా ఉన్నాయన్నారు.

## తీన్మార్ మల్లన్నలాంటి రాజకీయ వ్యభిచారిని నమ్మి

## ఎస్సీ-ఎస్టీ-బి.సి.బిడ్డలు మోసపోవద్దు-అధ్యక్షులు రాజేష్ బాలస్వామి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పూటకు ఒక రంగు మారుస్తూ సంవత్సరానికి ఒక పార్టీని మార్చుతూ తన స్వప్రయోజనంకోసంతప్ప ఏలాంటి ప్రజా ప్రయోజనాన్ని ఆలోచించని వ్యక్తి తీన్మార్ మల్లన్న అని,ఆలాంటి వ్యక్తిని నమ్మి తెలంగాణలోని ఏస్సీ,ఎస్టీ,బి.సి. బిడ్డలు ఏమాత్రం మోసపోవద్దని నవ భారత నిర్మాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజేష్ బాలస్వామి తీవ్రంగా ఆయన విమర్శించారు. గురువారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేష్ బాలస్వామి మాట్లాడుతూ మొదట టిఆర్ఎస్ తర్వాత టిజెఎస్ ఆతర్వాత టి.జె.ఎస్.దాని తర్వాత కాంగ్రెస్ పార్టీని, ఆ తర్వాత తెలంగాణ పునర్‌నిర్మాణ పార్టీ తర్వాత బి.జె.పి. అటు తర్వాత మళ్ళి కాంగ్రెస్ పార్టీ తరపున ఏమ్మెల్సీ అని,ఇలా పూటకు ఒక పార్టీని మార్చుతూ తీన్మార్ మల్లన్న రంగులు మార్చే ఊసరవెల్లిగా మారాడని ఆయన ఏద్దేవా చేశారు. వరంగల్-నల్గొండ-ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఏమ్మెల్సీగా ఉన్న తీన్మార్ మల్లన్న ఒక్కసారైనా గ్రాడ్యుయేట్స్ తరపునగాని,నిరుద్యోగుల తరపునగాని,విద్యార్థుల తరపునగాని ప్రభుత్వాన్ని ఏమాత్రం ప్రశ్నించలేదని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం బి.సి. వాదాన్ని తనపై వేసుకుని రాజ్యాధికారం సాధిస్తానని,తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని మళ్ళి ఇంకో రంగును పూసుకుని మొత్తం సమాజాన్ని నేనే ఉద్ధరిస్తానని ఊదరగొట్టే మాటలు చెప్పడం ఎంతో హస్యాస్పదంగా ఉందన్నారు. గ్రాడ్యుయేట్స్ ఏమ్మెల్సీగా ఉంటూ వారి గురించి చట్ట సభల్లో మాట్లాడకుండా కేవలం జీతం,అధికారాన్ని హోదాని ప్రభుత్వ జీతం తీసుకుంటూ ఊరేగుతున్న తీన్మార్ మల్లన్నకు ఏమాత్రం సిగ్గు ఉంటే, వెంటనే ఏమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అమెరికా సుంకాలపై ప్రతీకారం ఉండబోదు

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ఐఐఎం ఇండోర్ అధ్యాపకుడు డాక్టర్ అజీమ్ ఖాన్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా భారతదేశం అమెరికా సుంకాలపై ప్రత్యక్ష ప్రతీకార చర్యలకు దిగబోదని ఐఐఎం ఇండోర్ అర్థశాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మొహమ్మద్ అజీమ్ ఖాన్ అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సుంకాల యుద్ధం: ఆర్థికవేత్తల దృక్పథం' అనే అంశంపై గురువారం ఆయన ఆన్ లైన్ ద్వారా ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అధిక సుంకాలను దౌత్యం మార్గంలో చర్చల ద్వారా తగ్గించుకునేందుకు ఓవైపు ప్రయత్నిస్తూనే, మరోవైపు ఇతర దేశాలకు ఎగుమతి అవకాశాలతో పాటు దేశీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మద్దతు ఇచ్చే మార్గాన్ని భారతదేశం అవలంబిస్తోందన్నారు. సాధారణంగా, దేశీయ పరిశ్రమలను రక్షించడానికి, దుర్బల రంగాలలో ఉద్యోగాలను కాపాడటానికి, ఆదాయాన్ని సంపాదించడానికి, వాణిజ్య అసమతుల్యలతలను పరిష్కరించడానికి, జాతీయ భద్రతను కాపాడుకోవడానికి, డంపింగ్, విదేశీ సబ్సిడీల వంటి అన్యాయమైన పద్ధతులను ఎదుర్కోవడానికి మాత్రమే సుంకాలు విధిస్తారని డాక్టర్ ఖాన్ వివరించారు. భారతీయ వస్తువులపై ఇటీవలి 50 శాతం అమెరికా సుంకాలు వస్త్ర రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయని, ఆర్డర్లు నిలిచిపోయాయని అన్నారు. రత్నాభరణాలు, తోలు, సముద్రఉత్పత్తులు, రసాయనాలు వంటి ఇతరరంగాలు కూడా దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఈ చర్యలు భారతదేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)ని 0.3-0.5 శాతం తగ్గించవచ్చని, తద్వారా 4 నుంచి 5 బిలియన్ డాలర్ల ఎగుమతులు తగ్గడంతో పాటు రూపాయి విలువ కూడా క్షీణించే ప్రమాదం లేకపోలేదన్నారు. అమెరికా సుంకాల వల్ల యేటా 2.985 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఎగుమతులను ప్రభావితం చేస్తాయని, తద్వారా 723.74 మిలియన్ డాలర్ల సుంకాలు అమెరికా కోల్పోతుందని డాక్టర్ ఖాన్ తెలియజేశారు. అమెరికా అధిక సుంకాలు, భారతదేశం కొత్త మార్కెట్లను అన్వేషించడానికి ఒక అవకాశంగా పేర్కొన్నారు.ప్రపంచ వాణిజ్య సంస్థ సిఫారసులను తరచుగా అమెరికా విస్మరిస్తోందన్నారు.

2030 నాటికి ప్రపంచంలోని మూడు అగ్ర వాణిజ్య శక్తులలో ఒకటిగా ఎదగాలనే భారతదేశం యొక్క ఆశయాన్ని ఆయన నొక్కి చెబుతూ, ఎగుమతుల లో ఒక ట్రిలియన్ డాలర్ల బలమైన ప్రపంచ సరఫరా గొలుసు ఏకీకరణ, స్థిరమైన, సేవల ఆధారిత వాణిజ్యంలో నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ ఇన్-ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ థరు అతిథిని స్వాగతించగా, సమన్వయకర్త డాక్టర్ అథారీ జానిసో వందన సమర్పణ చేశారు.

# బృందావన్ కాలనీ, బాగ్ లింగంపల్లిలో వరద..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కుండపోత వర్షంతో ముషీరాబాద్ నియోజకవర్గం, రాంనగర్ డివిజన్, బాగ్ లింగంపల్లి లోని బృందావన్ కాలనీ వాసులు నడుము లోటు వర్షపు నీటి ప్రవాహంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, గత ఆదివారం 14 సెప్టెంబర్,న మరియు నిన్న బుధవారం 17 సెప్టెంబర్, న సంబంధిత జిహెచ్ఎంసి, హైడ్రా, రెవిన్యూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావడంతో గురువారం 18 సెప్టెంబర్,న ఉదయం 7.00 గంటలకు జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ శ్రీ రామానుజ రెడ్డి గారు బృందావన్ కాలనీ లో పర్యటించి కాలనీ వాసులతో వారి సమస్య గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గతం వరం రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పరిసర ప్రాంతాలలోని వర్షపు నీరు బృందావన్ కాలనీ లోని సెంట్ గాబ్రియేల్ ఉన్నత పాఠశాల వీధిలోకి ప్రవహించి ఇండ్లల్లో నడుములోతు వర్షపు నీటిలో నివాసితులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, కాలనీ లో పాఠశాల ఎదురుగా ఉన్న పోచమ్మ దేవస్థానంతో బాటు, తమ ఇండ్లలోని నిత్యావసర సరుకులు సైతం వర్షపు నీటిలో మునిగిపోయాయని, తమ సమస్యకు వెంటనే పరిష్కారం చూపించాలని కాలనీ వాసులు జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ గారికి తమ గోడు వెల్లబోసుకోవడం జరిగింది. జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ శ్రీ రామానుజ రెడ్డి గారు ఈ సమస్యను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది.

# గుజరాతి కాలేజీలో చిత్రలేఖనం పోటీలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రీ డివిజన్ లో సేవా పక్షం లో భాగంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు గుజరాతి కాలేజీలో నిర్వహించడం జరిగింది. గురువారం జరిగిన ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ , ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్ బీశ్వ , వివేక్, శ్రీకాంత్, కావ్య, కల్పన, భారతి బెహన్, స్వప్న, జ్ఞానేశ్వర్, మల్లేష్, కిరణ్, శ్రీనివాస్, మనోజ్,రాకేష్, కార్యకర్తలు, కాలేజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కూకట్‌పల్లి బిజెపి కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం

## రక్తదానం చేసిన దాతలను అభినందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద భారతీయ యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని రక్తదానం చేసిన దాతలను అభినందించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌ఛార్జ్ మల్లారెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు విచ్చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందనీ అన్నారు. సేవ హీసంఘటన్ అనే ఆలోచనతో మోదీ దేశ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నారని అన్నారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం ద్వారా మేము సమాజానికి మేలు చేసే అవకాశాన్ని పొందుతున్నాం అని ఈ రక్తదాన శిబిరం ద్వారా అనేకమంది ప్రాణాలు రక్షింపబడతాయి అన్నారు. సేవా కార్యక్రమాల్లో యువత ముందుండి మరింత చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశ్‌రావు, ఆర్షణపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, వంశీ రెడ్డి, యువమోర్చా నాయకులు హరి ప్రసాద్, ఈ. సాయి ప్రసాద్, తిరుపతిరెడ్డి, క్రాంతి కుమార్, దారా సాయి తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద స్కూల్ 'పిరమిడ్ షో '...!!

## 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు'లో నమోదు!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : వివేకానంద హైస్కూల్ (ఎన్టీఆర్ స్టేడియం ) విద్యార్థులు దేశభక్తిని సామరస్యాన్ని పిరమిడ్ సింబాలిక్‌గా చూపుతూ చేసిన ప్రదర్శన రికార్డులను సృష్టించింది. ఆగస్టు 15న 20కి పైగా వివిధ పిరమిడ్ ఆకృతుల్లో వివేకానంద స్కూల్ బాలలు చేసిన ప్రదర్శన అబ్బురపరిచింది. ఈ ప్రదర్శన వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో నమోదు అయ్యింది. బుధవారం పాఠశాలలో జరిగిన వరల్డ్ రికార్డు ప్రదానోత్సవంలో పేరెంట్స్ , టీచర్స్ పాల్గొన్నారు. వండర్ బుక్ఆఫ్ రికార్డ్సు అధినేత బింగి నరేందర్ గౌడ్, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ,వివేకానంద స్కూల్ హెచ్ఎం కే.విజయలక్ష్మి, కరస్పాండెంట్ కే.ఉపేందర్, వై.హేమంత్‌కుమార్ తో పాటు ఫ్యాకల్టీ శ్రీలత, పద్మజ, రజని,కరుణా,రుక్మిణి, ప్రవల్లిక, రజని, కృష్ణవేణి,మనీశ్ పాల్గొన్నారు. 1994 ప్రారంభమైన పాఠశాల పదోతరగతిలో అద్భుతమైన విజయాలు సాధిస్తుందన్నారు. వండర్ బుక్ ఆఫ్‌రికార్డ్సులో పాఠశాల విద్యార్థుల పిరమిడ్ చోటుచేసుకోవడం గొప్ప ఆనందంగా ఉందన్నారు. బింగి నరేందర్‌గౌడ్ విద్యార్థులను అభినందించారు.మెమెంటో, వండర్ బుక్ఆఫ్ రికార్డ్సు సర్టిఫికేట్, మెడల్‌ను ఈ కార్యక్రమంలో పాఠశాలకు అందించారు బింగినరేందర్ గౌడ్.పిరమిడ్‌లో పాల్గొన్న 30మంది విద్యార్థులకు సర్టిఫికేట్స్ ప్రదానం చేసారు

## అఖిల భారత థల్ సైనిక్ క్యాంప్‌కు గీతం క్యాడెట్ ప్రాతినిధ్యం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఢిల్లీ కంటోన్మెంటులోని ఎన్ సీసీ డైరెక్టర్ జనరల్ క్యాంపులో సెప్టెంబర్ 1నుంచి 12వరకు నిర్వహించిన ప్రతిష్టాత్మక అఖిల భారత థల్ సైనిక్ క్యాంపు (ఏఐటీఎస్ సీ)2025లో గీతం జూనియర్ అండర్ ఆఫీసర్ దాసరి ధనిక్ బాబా పాల్గొని, విజయవంతంగా పూర్తిచేశారు. ధనిక్ దృఢత్వం, క్రమశిక్షణ, అవిశ్రాంతంగా రాణించడం పట్ల గీతం కేర్ టేకింగ్ ఎన్ సీసీ అధికారి అజయ్ ప్రశంసలు కురిపించారు.దుమ్ముతో నిండిన పరేడ్ మైదానాల నుంచి ఢిల్లీలోని గొప్ప వేదిక వరకు ఆయన ప్రయాణం నిజంగా ఎన్ సీసీ యొక్క అజేయ స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ విజయం ఎంతో విలువైనదని, ఇది గీతం ఎన్ సీసీకి చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ అద్భుతమైన ఘనత, తరతరాలుగా ఆశావహులైన క్యాడెట్లకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అజయ్ పేర్కొన్నారు.ఈ గర్వించదగ్గ విజయాన్ని సాధించిన ధనిక్ బాబాను గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, స్పోర్ట్స్ డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణరావు చౌదరి తదితరులు అభినందించ డమే గాక, ఈ విజయం ముమ్ముందు కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ విజయం అసాధారణ ప్రయాణానికి ప్రారంభం మాత్రమేనని, భవిష్యత్తులో ధనిక్ కోసం మరిన్ని పురస్కారాలు ఎదురుచూస్తున్నాయన్నారు.

## ఘనంగా విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం...

### ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేసిన ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, గౌరవ అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేశారు. వారికి కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వకర్మ మహోత్సవాలు సమాజానికి ఆధ్యాత్మిక శక్తిని, స్ఫూర్తిని అందిస్తాయనీ పేర్కొన్నారు. విశ్వకర్మ వృత్తిజీవుల కృషి లేకుండా ఏ నిర్మాణమూ సాధ్యం కాదనీ దేశ ఆర్థికాభివృద్ధిలో విశ్వకర్మ సమాజం పాత్ర అపారమైనది అని అన్నారు. ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వం 'విశ్వకర్మ యోజన' ద్వారా ఈ వృత్తిజీవులకు అండగా నిలుస్తోంది అని అన్నారు. ఈ పండుగలు ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛ కార్మికులను సత్కరించిన బిజెపి నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు గూడెపు మాధవి ఆదేశాల మేరకు స్వచ్ఛ పక్ష్వాడా కన్వీనర్గా కేసబోయిన శ్రీధర్ , జాయింట్ కన్వీనర్గా నరహరి , సరితలను మించారు. వీరి ఆధ్వర్యంలో గురువారం ముత్యాల బాగ్ సీడీఆర్ ఆసుపత్రి లైన్ వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముత్యాల బాగ్ పరిసరాలు శుభ్రంగా ఉంచే జిహెచ్ఎంసి స్వీపర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్ , గారు, హైదరాబాద్ సిటీ బిజెపి వైస్ ప్రెసిడెంట్ పందిర్ల ప్రసాద్ , సిటీ సెక్రెటరీ నర్సింగ్ ముదిరాజ్,ఎస్సీ మోర్చా సిటీ జనరల్ సెక్రటరీ ఎ. నవీన్, డివిజన్ జనరల్ సెక్రటరీలు నవీన్, వేణుగోపాల్ గౌడ్, అర్జున్ సింగ్, కార్తిక్, శంకర్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, గోపి, ప్రవీణ్, అర్వింద్, అనిల్ ముదిరాజ్, రామస్వామీ, కేసబోయిన కవిత , వాణి , మహిళా మోర్చా అధ్యక్షురాలు సరీత, శకుంతల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నిరంతరం ప్రజలతో, శ్రామికులతో, పేదలతో ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 'సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్' లక్ష్యంతో ముందుకు వెళ్తూ, హైదరాబాద్ను శుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యంగా మార్చడానికి బిజెపి తరఫున కృషి ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని చేపట్టిన స్వచ్ఛభారత ఉద్యమం దేశ ప్రజలందరికీ చైతన్యాన్ని కలిగించిందని స్పష్టం చేశారు.

# జీఎస్టీ తగ్గింపులతో వినియోగదారులకు ఉల్లాసం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా వినియోగదారులకు పండుగ శుభాకాంక్షలతో కూడిన పెద్ద గిఫ్ట్ను హెరిటేజ్ ఫుడ్స్ ప్రకటించింది. జీఎస్టీ కౌన్సిల్ ఇటీవల తీసుకున్న హేతుబ ద్ధీకరణ నిర్ణయాల ప్రకారం డెయిరీ ఉత్పత్తులపై పన్ను భారాన్ని తగ్గించిన నేపథ్యంలో, ఆ ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగదారులకు అందిస్తూ సంస్థ ధరలను తగ్గించింది. సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న ఈ తగ్గింపులు పాల, నెయ్యి, వెన్న, పనీర్, చీజ్, ఐస్క్రీం వంటి పలు ఉత్పత్తులపై వర్తిస్తాయి. దీర్ఘకాలం నిల్వ ఉండే యూహెచ్టీ పాలపై లీటరుకు రూ.3 తగ్గింపు, నెయ్యిపై లీటరుకు రూ.50, వెన్నపై కిలోకు రూ.50, చీజ్పై కిలోకు రూ.50, పనీర్పై కిలోకు రూ.25 తగ్గింపు ప్రకటించింది. ఐస్క్రీమ్ విభాగంలో 950 ఎం ఎల్ ప్యాక్కు రూ.35, 700 ఎం ఎల్ ప్యాక్కు రూ.20 తగ్గింపును ప్రకటించింది."జీఎస్టీ రేటు తగ్గింపు వినియోగదారులకు పెద్ద ఊరట. మేము దాన్ని పూర్తిగా వారికి అందిస్తున్నాం. ఇది కేవలం ధరల తగ్గింపుకే పరిమితం కాదు స్వచ్ఛమైన, నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించడం మా ప్రధాన లక్ష్యం" అని హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రాహ్మణి నారా తెలిపారు.పండుగ సీజన్లో పాల ఉత్పత్తులు ప్రధాన పాత్ర పోషిస్తాయని, ఈ తగ్గింపులు ప్రతి కుటుంబానికి మరింత ఆనందాన్ని అందిస్తాయని ఆమె పేర్కొన్నారు.

# లులు మాల్లో ద్వితీయ వార్షికోత్సవ సంబరాలు షురూ!

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : లులు మాల్ లో ద్వితీయ వార్షికోత్సవ సంబరాలు జరగనున్నాయి. ఈ నెల 27న మాల్ ద్వితీయ వార్షికోవ్సతవం కాగా, ఈ 20వ తేదీ నుంచే సంబరాలు ప్రారంభించనున్నట్లు రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్ తెలిపారు. అందులో భాగంగా 20 నుంచి అక్టోబరు 5వ తేదీ వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ నెల 20న పాటల పోటీలు, 22న బతుకమ్మ, 23న జుగల్ బందీ, 24న ఏఎండీ గేమింగ్ ఛాంపియన్ షిప్, 25న ఎల్ఈడీ డ్రమ్ షో, 26న 50 మందితో కలిసి కేక్ డెకరేషన్, 27న ఖవాలి లైవ్ బ్యాండ్, 28న బాంబూ బ్యాండ్, సెప్టెంబర్ 30, అక్టోబర్ 1న దాండియా వేడుకలు ఉంటాయి. షాప్ అండ్ విన్ కంటెస్ట్ లులు మాల్ ద్వితీయ వార్షికోవత్సవం సందర్భంగా షాప్ అండ్ విన్ కంటెస్ట్ నిర్వహిస్తున్నట్లు మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్ వివరించారు. ఈ నెల 20వ తేదీ నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు నెల రోజుల పాటు ఇది అందుబాటులో ఉంటుందని చెప్పారు. కనీసం రూ. 2999 కొనుగోలు చేసిన కస్టమర్లు ఆకర్షణీయమైన బహుమతులు




గెలుచుకోవచ్చన్నారు. 2 టొయోట గ్లాంజా కార్లు, 2 హార్లీ డేవిడ్ సన్ బైకులు, 3 రివర్ ఇండీ ఎలక్ట్రిక్ స్కూటీలు, ఐఫోన్ 14, ఎయిర్ పాడ్స్ (1), 5 స్మార్ట్ టీవీలు (43 ఇంచులు), 5 ప్లే స్టేషన్, 5 సౌండ్ బార్స్, రూ.లక్ష విలువ చేసే స్వా డైమండ్స్ వోచర్లు గెలుచుకోవచ్చు అని అన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదే

● జిహెచ్ఎంసి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్, స్వీప్ సహాయ నోడల్ అధికారి డా. వివేకానంద్ ● ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తున్న స్వీప్ కార్యకలాపాలు ● ఓటరుగా నమోదు, ఓటింగ్ శాతం పెంచేలా జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచారం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదేనని జిహెచ్ఎంసి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్, స్వీప్ సహాయ నోడల్ అధికారి డా. వివేకానంద్ అన్నారు. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల త్వరలో జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మార్గదర్శనంలో జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో స్వీప్ కార్యకలాపాలు ఊపందుకున్నాయి.యువతను ఓటరుగా నమోదు చేయించడంతో పాటు ఓటింగ్ శాతాన్ని మరింత పెంచేలా స్వీప్ కార్యక్రమాలను విస్తృతం చేశారు.ఈ క్రమంలో గురువారం ఎర్రగడ్డలోని డాన్ బాస్కో డిగ్రీ కళాశాలలో స్వీప్ అవగాహన కార్యక్రమంలో డా. వివేకానంద్ మాట్లాడారు. ఎన్నికలలో ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం బలపడుతుందని చెప్పారు.నియోజకవర్గంలో జులై 1, 2025 నాటికి 18 ఏండ్లు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో ఎన్నికల్లో పాల్గొంటే రాజకీయ వ్యవస్థలో స్వచ్ఛత, పారదర్శకత పెరుగుతుందనీ జిహెచ్ఎంసి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్, స్వీప్ సహాయ నోడల్ అధికారి డా. వివేకానంద్ చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్, సి.ఓ వెంకటయ్య, శోభారాణి, రిసోర్స్ పర్సన్ లు రామలక్ష్మి , మహమ్మద్ గౌస్, యాదయ్యాదితరులు పాల్గొన్నారు.కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బూరుగుపల్లికి సత్కారం!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా 14 వ అమెరికా సాహితీ సదస్సుజరిగింది.ఉగండా నివాసి బూరుగుపల్లి వ్యాసకృష్ణ ఈ సదస్సులో పత్రసమర్పణ చేసారు. బూరుగుపల్లి దంపతులను త్యాగరాయగానసభలో వంశీ ఇంటర్నేషినల్ సంస్థ వంశీ రామరాజు ఆధ్వర్యంలో ఆత్మీయంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య డా.నిత్యానందరావు తెలుగు విశ్వవిద్యాలయ అంతర్జాతీయ కీర్తిని వివరించారు.మలేషియా, సింగపూర్ ,అమెరికాలో విశ్వవిద్యాలయం సేవలు విస్తరించాయని తెలిపారు. బూరుగుపల్లి దంపతులను అభినందించారు.

## రోడ్డు నం.5 దేవరకొండ బస్తీ: జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం వరద నీటితో ఇళ్లు మునిగిపోతున్నాయి



హైదరాబాద్ రోడ్డు నం.5 దేవరకొండ బస్తీలో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం కారణంగా కాలువలు (నాళాలు) శుభ్రం చేయకపోవడంతో వర్షాల సమయంలో వరద నీరు రహదారుల మీదుగా ప్రవహిస్తూ బస్తీల్లోని ఇళ్లలోకి చేరుతోంది.స్థానికులు చెబుతున్నదేమిటంటే %-% గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం వర్షాకాలానికి ముందు నాళాలను శుభ్రం చేసేది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం, జీహెచ్ఎంసీ పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపిస్తున్నారు. ప్రజల సమస్యలపై ఎలాంటి స్పందన లేకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కాలువలు శుభ్రం చేసి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## భాషా సాంస్కృతిక శాఖ సంచాలకునిగా ఏనుగు నరసింహా రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18 : డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి భాషా సాంస్కృతిక శాఖ సంచాలకునిగా గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆయన మెహబూబ్ నగర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పని చేశారు. ఆయన కవి సాహితీ విమర్శకుడు గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నందిని సిద్ధా రెడ్డి నిర్వాహణలో జరిగిన ప్రపంచ తెలుగు మహా సభలకు అకాడమీ కార్యదర్శి గా నరసింహా రెడ్డి మహాసభలను విజయవంతం కావడంలో ఎంతో కృషి చేశారు. నరసింహా రెడ్డి పదవీ స్వీకరణ బాధ్యత చేపట్టిన వెంటనే తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానంద రావు, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి పలువురు కవులు, ప్రముఖ సాంస్కృతిక సంస్థ ల ప్రతినిధులు సాహితీ వేత్త లు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇ

# అమీర్‌పేట్...సిద్ధంగా ఉండు!

## నీ అభిమాన షాపింగ్ గమ్యం ఇదిగో వచ్చేసింది




హైదరాబాద్ , మేజర్ న్యూస్ : వాల్యూ జోన్ హైపర్ మార్కెట్–అటు పటాన్‌చెరు, ఇటు నాచారం వాసుల్ని కనువిందు చేసిన తర్వాత ఇప్పుడు హైదరాబాద్ నడిబొడ్డున అమీర్‌పేట్ వాసుల్ని (పిల్లర్ నంబర్ 1081) అద్భుతమైన షాపింగ్ అనుభూతితో అలరించబోతోంది. అవునండీ... నిజం 75,000+ చ.అ.ల విస్తీర్ణంతో రూపకల్పన చేసిన వాల్యూ జోన్ హైపర్ మార్కెట్ అన్ని కుటుంబాల వారికీ సరికొత్త ఏకైక షాపింగ్ గమ్యం–అపురూపమైన విలువతో, వైవిధ్యంతో, ఇంత వరకు మీరు కనీవినీ ఎరుగని విస్తృతమైన స్థాయిలో అద్భుతాలు సృష్టించబోతోంది. అమీర్‌పేట్ వాల్యూ జోన్ విశేషాలు ఇవిగో! , –75,000+చ.అ.ల విస్తీర్ణంలో వినూత్న షాపింగ్ విస్మయం!, –2,500+ మెన్స్‌వేర్, ఉమెన్స్‌వేర్, కిడ్స్‌వేర్ ఫ్యాషన్ స్టైల్స్ –100+జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు ఒకే చోట, –6,500+గ్రాసరీలు, హోమ్ నీడ్స్‌పై వాల్యూడీల్స్!, –2,000+'బై 1–గెట్ 1' ఆఫర్లు అన్ని కేటగిరీలపై! **పర్వదినాల ప్రత్యేకం:** రానున్న పండుగలను దృష్టిలో ఉంచుకుని, అమీర్‌పేట్ వాల్యూ జోన్ అనేక ప్రత్యేకమైన ఆఫర్లు సమర్పిస్తోంది. ముఖ్యమైన దసరా నవరాత్రుల సందర్భంగా అన్ని ఫ్యాషన్లు, గ్రాసరీలు, హోమ్ వేర్, పర్వదినాల వస్తు సామాగ్రిపై విశేషమైన ప్రత్యేక ఆఫర్లతో మీ ముందుకు వస్తోంది. వీటిలో పట్టుచీరలు, పండుగ వస్త్రాలు, పర్వదిన బహుమతులు, అలంకరణ సామాగ్రి, ఆకర్షణీయమైన డిజైనర్ కలెక్షన్స్ ఇంకా ఎన్నో, ఎన్నెన్నో ఉన్నాయి. ఫ్యాషన్, కిరాణా, సాధారణ వస్తువులు, గృహ అవసరాలు అన్నింటినీ ఒకే చోటున అందించడం ద్వారా, వాల్యూ జోన్ ప్రతి సందర్శనను ఒక వేడుకలా మార్చుతుంది. ఇది కేవలం షాపింగ్ మాత్రమే కాకుండా, పూర్తి కుటుంబ విహార యాత్రగా అనిపిస్తుంది. కుటుంబంలోని అన్ని తరాల వారికి అత్యంత సులభంగా, స్నేహపూర్వకమైన షాపింగ్ అనుభూతిని పంచేందుకు కావలసిన అన్ని సదుపాయాలూ ఇందులో ఉన్నాయి. అందుబాటులో సువిశాలమైన కొనుగోలు కౌంటర్లు, అనేక సంఖ్యలో చెక్ అవుట్ కౌంటర్లు, పండుగ వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ, కనులవిందు చేసే ఆకర్షణీయమైన విజువల్ డిస్ ప్లేలు లాంటివి అమీర్‌పేట్ వాల్యూజోన్‌లో అడుగడుగునా షాపింగ్ ప్రియుల్ని అలరిస్తాయి. కుటుంబ సమేతంగా మరీ మరీ రప్పిస్తాయి. **అధినేతలు ఏమంటున్నారో చూడండి:** శ్రీ పొట్టి వెంకటేశ్వర్లు (వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు): కుటుంబంలోని అన్ని తరాల వారినీ దృష్టిలో ఉంచుకుని సరిసాటి లేని విలువ ఎంపిక నాణ్యతలతో కూడిన గొప్ప షాపింగ్ అనుభూతిని హైదరాబాద్ నడిబొడ్డున అమీర్‌పేట్‌లో అందించడం మేము గర్వకారణంగా భావిస్తున్నాం." శ్రీ శీర్న రాజమౌళి (వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్): "మరో స్థాయికి చెందిన షాపింగ్ అనుభూతిని మా అమీర్‌పేట్ షాపింగ్ జోన్ అందరికీ అందిస్తుందని మేము హామీ ఇస్తున్నాం."శ్రీ టి. ప్రసాద్‌రావు (వ్యవస్థాపకుడు, హోల్ టైం డైరెక్టర్): "పొదుపును, వైవిధ్యాన్ని చేకూర్చే సంతోషకరమైన షాపింగ్‌ను అమీర్‌పే ట్‌లో అందిస్తున్నందుకు సంతోషంగా ఉంది."విజయవంతమైన తెలుగు చిత్రం "లిటిల్ హార్ట్స్" తారలు రాజమౌళి తనూజ్ ప్రశాంత్, శివాని నగరం అమీర్‌పేట్ వాల్యూ జోన్ శుభారంభం సందర్భంగా షాపింగ్ ప్రియుల్ని తమ అందచందా లతో స్వాగతం పలుకుతూ అందించబోతున్నారు. అమీర్‌పేట్‌తో పాటు విశ్వనగరంలోని వివిధ ప్రాంతాలకు మా వాల్యూ జోన్ అతి త్వరలో విస్తరించబోతోందని, హైపర్ మార్కెట్ షాపింగ్‌కి సరికొత్త నిర్వచనం పలుకుతూ జంటనగరాల వాసులకు మరింత చేరువ కాబోతోందని సవినయంగా తెలియ జేస్తున్నాం.భారత దేశంలోని అతిపెద్ద మార్కెట్... మీ కోసం వచ్చేసింది అమీర్‌పేట్‌కి!

## జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బు. దవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో విశ్వ కర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ. వెంకటాచారి పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వ కర్మ గొప్ప వాస్తు శిల్పిఅని, ఆయన సకల కళల అధిపతిఅని,ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ అధికారి జి. ఆశన్న,కలెక్టరేట్‌లోని అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పేట్లబురుజులోని సి.ఎ.ఆర్. ప్రధాన కార్యాలయంలో బుధవారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మహిళా పోలీసు అధికారుల పిల్లలకోసం నూతనంగా నిర్మించిన శిశు సంరక్షణ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ జి + 1 భవనంలో 0–5సంవత్సరాల వయస్సుగల 150–200 మంది చిన్నారులకు తగిన వసతి కల్పిస్తుందని ఆయన చెప్పారు. ఈ భవనంను సువిశాలంగా 15000 చదరపు విస్తీర్ణం అడుగుల్లో నిర్మించడం జరిగిందని, ఈ భవన నిర్మాణాన్ని సుమారు రూ.5కోట్లతో నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టును ఎంఈఐఎల్ తమ సిఎస్ఆర్ ప్రాజెక్టులో భాగంగా ఎంఈఐఎల్ ఫౌండేషన్ డైరెక్టర్ పామిరెడ్డి రమారెడ్డి సౌజన్యంతో చేపట్టామన్నారు. పోలీసు విధులు,బందోబస్తుల కారణంగా ఏక్కువ సమయం క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళా పోలీసు అధికారులకు ఈ శిశు సంరక్షణ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మహిళా ఉద్యోగులు తమ పిల్లలను డ్యూటీ ప్రదేశానికి తీసుకురావచ్చని,తద్వారార వారు విధుల్లో ఉన్నప్పుడు పిల్లల సంరక్షణకు ఈ కేంద్రం ఎంతో భరోసాను ఇస్తుందన్నారు. ఇది ఉద్యోగంచేసే తల్లుల ఒత్తిడిని,లాజిస్టికల్ సమస్యలను తగ్గించి,మెరుగైన ఫలితాలను పెంచుతుందన్నారు. పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకమైన ఆహారం అందించడానికి ప్రత్యేకంగా వంటగదిని ఏర్పాటు చేశామని, శిక్షణ పొందిన నిపుణులు ఇక్కడ సేవలు అందిస్తారని, శిశు సంరక్షణ కేంద్రంలో ఇండోర్,ఆవుట్ డోర్ ప్లే ఏరియాలు, ఊయ్యాలలు,ఫీడింగ్ రూమ్‌లు,మెడికల్ రూమ్‌లు, గర్భిణీ స్త్రీల కోసం డార్మిటరి వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. సి.సి.టి.విద్వారా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఉంటుందని, తన 34 సంవత్సరాల సర్వీసులో ఇంత పెద్ద వేల్ఫేర్ కార్యక్రమంను చూడలేదని, మహిళా అధికారులకు మెరుగైన సౌకర్యాలు లభించడంపట్ల తనకు ఎంతో సంతోషం కలిగిందన్నారు. ఈ శిశు సంరక్షణ కేంద్రంలో హైదరాబాద్ సిటీ పోలీసుకు సంబంధించిన ఏవరైనా (ఆడ,మగఅనే తేడా లేకుండా ) వారి ప్లిలను చేర్పించుకోవచ్చని,ఈ శిశు సంరక్షణ కేంద్రంకు కావల్సిన సిబ్బందినికూడా మేఘా సంస్థవారే సమకూరుస్తారన్నారు. సిటీ పోలీసులోని మహిళా ఉద్యోగులు ఎంతో పట్టుదలతో అన్ని రంగాల్లో ఉద్యోగాలు చేయడానికి కృషి చేస్తున్నారని,వీరిపట్ల సమాజంలో కూడా మంచి పేరు పొందుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా మేఘా సంస్థ యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఐఎల్ డైరెక్టర్ డా. రవిరెడ్డి, డైరెక్టర్ పామిరెడ్డి రమారెడ్డి, పామిరె డ్డి మంజులారెడ్డి, పామిరెడ్డి మేఘూరెడ్డి,మురళి మేఘా కో–ఆర్డినేటర్లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. డి. జోయల్ డేవీస్, సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. సి.ఎ.ఆర్. హెడ్ క్వార్టర్స్ ఇన్‌ఛార్జ్ డి.సి.పి. ఎస్.చైతన్యకుమార్, ఈస్ట్ జోన్ డి.సి.పి. బి. బాలస్వామి, సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. చంద్రమోహన్, టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర, సి.ఎ.ఆర్.అదనపు డి.సి.పి. ఎస్.భాస్కర్, బి. కిష్టయ్య, మహిళా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పాండాల యాదగిరిగౌడ్



దమ్మాయిగుడ, మేజర్‌న్యూస్ః దమ్మాయిగుడ మున్సిపల్‌లోని ఓల్డ్ విఏలేజ్‌కు చెందిన సత్యనారయణ వంశరాజ్ అనారోగ్యముతో బాధపడుతూ గురువారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న దమ్మాయిగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ భర్త పాండాల యాదగిరిగౌడ్ మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చి అండగా నిలిచారు. కుటుంబసభ్యులకు రు. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆకుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## వ్యాయామంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు

### వ్యాయామం నిత్య జీవితంలో భాగం కావాలి

### బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రతి మనిషి జీవితంలో వ్యాయామం ఒక భాగం కావాలని, వ్యాయామంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో జరుగుతున్న ఓపెన్ జిమ్ పనులను జిహెచ్ఎమ్‌సి డిఇ దామోదర్‌రావుతో కలిసి కార్పోరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఓపెన్ జిమ్ లో వ్యాయామాలు చేయడం ద్వారా శరీరం, మనస్సు మానసిక స్థితిని ఉత్తేజ పరుస్థాయన్నారు. త్వరలోనే ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ కార్తీక్, డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆమరణ దీక్ష చేపట్టిన అశోక్‌ను అరెస్టు చేసిన పోలీసులు

### వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలింపు

### ఆసుపత్రిలో అశోక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిధ్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నాలుగు రోజులుగా ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన అశోక్‌ను పోలీసులు వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అట్టి విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం వనస్థలిపురంఏరియా ఆసుపత్రికి వచ్చి అశోక్‌ను పరామర్శించి అతని ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే విధ్యార్థి, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాకు చెందిన అర్హులైన ప్రజలకు తప్పకుండా అందించాలి

## కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జిల్లాకు చెందిన అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని ఎం.సి.ఆర్.హెచ్.డి. తుంగభద్ర శ్రవణ్‌కుమార్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి సమన్వయం–పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతోకల్సి ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రధాన మంత్రి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ధార్ జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. అలాంటి కార్యక్రమాన్ని హైదరాబాద్ జిల్లాలో స్పెషాలిటీ క్యాంపులద్వారా మహిళలు,బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్య సేవలు అందేవిధంగా వైద్యాధికారులు సమర్థవంతంగా పనిచేసి,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో 36 అంగన్‌వాడి కేంద్రాలను దత్తత తీసుకుంటున్నట్లు,కోల్ ఇండియా ఆసుపత్రుల్లో తలసేమియా వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ.ఎస్.ఐ.,రైల్వే ఆసుపత్రుల్లోకూడా స్పెషాలిటీ క్యాంపులు చేపట్టాలని,జిల్లాలో 71,560 స్వయం సహాయక సఘాల పనితీరు చాలా భే ష్‌గా ఉందని,దేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో తర్వాత తెలంగాణలో స్వయం సహాయక సంఘాలు మరింత విజయపథంలో నడుస్తున్నాయని ఆయన ప్రత్యేకంగా గ్రూపు సభ్యులను అభినందించారు. దేశంలోనే అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో హైదరాబాద్ క్యాపిటల్ సిటీ ఎంతో ముందున్నదని,హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని కాపాడుకోవల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులుకల్సి అభివృద్ధి రంగంలో,ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటూ సమర్థవంతంగా సేవలు అందించాలన్నారు. ఇటీవల నగరంలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఆసిఫ్‌నగర్,ముషీరాబాద్ ప్రాంతంలోని నాలాల్లోపడి ముగ్గురు యువకులు కొట్టుకుని పోవడం ఎంతో బాధకరమని,ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా సమస్యలను వేగవంతంగా పరిశీలించేవిధంగా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. హైదరాబాద్ దేశానికి రోడ్ మోడల్గా నిలుస్తుందని, నగరంలో మురికివాడల్లో ఉన్న ప్రజలకు ఇబ్బందులు,సమస్యలను తొలగించి ఆలాంటి వారిని ఆదుకోవడ ం మన కర్తవ్యంఅని,ఉన్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బస్తీల్లో వర్షపునీరు,డ్రైనేజీ సమస్యలు సత్వరమే తొలగించే విధంగా ఒక ప్రణాళిక సత్వరమే తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఫ్లడ్ ఏఫెక్ట్ ఏరియాలోకూడా సత్వరమే హెల్త్ క్యాంపులు నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. లాలాగూడ ప్రనాంతంలో రెండు పడకల గదుల ఇళ్ళ నిర్మాణం చేపట్టినప్పటికి పైప్‌లైన్‌ద్వారా తాగునీరు,డ్రైనేజీ సమస్యలకు రైల్వే శాఖ సత్వరమే అనుమతులు ఇవ్వాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారు. వర్షపునీరు రోడ్లపై ,బ్రిడ్జిలవద్ద నిలవడంతో బల్దియా,,జలమండలి,రైల్వే శాఖ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్‌చేసి సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. స్వచ్ఛ్ భారత్ మిషన్, వివిధ రకాల ముద్ర లోన్స్,ఎడ్యుకేషనల్ లోన్స్,నగరంలోని రైల్వేస్,ఎలక్ట్రిసిటీ నేషనల్ హైవే,బల్దియా,జలమండలి సంస్థలు నగర మౌలిక వసతుల కల్పనలో కీలకమని ,నిధుల కొరత లేకుండా చూడాలని ఆయన అధికారులకు తగిన దిశా,నిర్దేశం చేశారు. జిల్లాలోని ముద్ర లోన్‌లో క్యాటగిరి శిశు పథకంకింద 79,026 ఖాతాదారులకు రూ.206.72 కోట్లు, కిశోర్ పథకంద్వారా 46,556 ఖాతాదారులకు రూ.531.57 కోట్లు,తరుణ్ తరుణ్ పథకంలో భాగంగా 18,992 ఖాతాదారులకు రూ.1002.79కోట్ల రుణాలను అందించామని ఆయన గుర్తు చేశారు. ప్రయారిటీ లోన్లకింద ఎం.ఎస్.ఎం. ఈ. 181006 ఖాతాదారులకు రూ.71,094కోట్లు, 9064 ఖాతాదారులకు రూ. 556.69 కోట్లు, గృహ నిర్మాణంలో 102957 ఖాతాదారులకు రూ.7843కోట్ల రుణాలను అందించామన్నారు. స్టాండస ఇండియా లోన్స కింద 5590 ఖాతాదారులకు రూ. 1357.14కోట్ల రుణాలను ఇవ్వడం జరిగిందని, విశ్వ కర్మ పథకంలో 1041 దరకాస్తులను పరిగణలోకి తీసుకుని 842 మందికి మంజూరు చేయడం జరిగిందన్నారు. 805 మందికి వివిధ కేటగిరిలో రుణాలు అందించడం జరిగిందని,మిగతా 37 మంది దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. భీమ యోజన కింద 384413 మందికి ఎన్‌రోల్‌మెంట్ చేయడం జరిగిందని, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన కింద 1219754 మందిని నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి జన్ధన్ యోజనకింద 1150947 మందిని నమోదు చేయడం జరిగిందని, గత సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన యాక్షన టెకెన్ రిపోర్ట్స్‌పై ప్రత్యేకంగా సమీక్షించారు. అర్హులైన నిరుపేదలకు రెండు పడకల గదుల ఇండ్లు పారదర్శకంగా అందించాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డ్‌ద్వారా బియ్యాన్ని అందించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నూతనంగా దిశ కమిటీ సభ్యులుగా ఏంపికైన వివిధ డివిజన్ల కార్పొరేటర్లు అమృత,దీపిక,భాగ్యలక్ష్మి,రవిచారి,శంకర్ యాదవ్‌లను కేంద్ర మంత్రి ప్రత్యేకంగా అభినందించి, శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ప్రసంగిస్తూ ఇటీవల కురిసిన వర్షాలవల్ల రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నదని, కేబుల్ సేవలు,ఇంటర్‌నేట్ సేవలను అందుబాటులోకి తేవడం, పాత ఐరన్ విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ఈ సమావేశంలో లేవనెత్తిన అంశాలపై ప్రత్యేక దృష్టిని పెట్టడం జరుగుతుందని,యాక్షన్ టెకెన్ రిపోర్ట్స్‌కూడ సిద్ధంచేసి పలు విభాగాల ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హులైన అందరికి అందేలా తగిన కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జలమండలి ఎం.డి. ఆశోక్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి,అడిషనల్ కమీషనర్ రఘు ప్రసాద్, కూకట్‌పల్లి జోనల్ కమీషనర్ అపూర్ చౌహాన్,ఉమెన్స్ సేఫ్ట్ వింగ్ డి.సి.పి. డా. లావణ్య, సి.పి.ఓ. డా. సురేందర్,సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



ఉప్పల్ , మేజర్ న్యూస్ : మల్లాపూర్ డివిజన్ పరిధిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన – బిఎల్ఆర్‌గురువారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్సీ బస్తి, ఓల్డ్ మల్లాపూర్, ఎస్వీ నగర్ కాలనీల్లో 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఇ రూపా, ఎఇ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు మల్కాజిగిరి డివిజన్ లోని వరద ప్రభావిత ప్రాంతాలను గురు వారం కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఆర్ కె నగర్ లో చెట్టు కూలిపోవడంతో సిబ్బంది సహాయంతో దానిని తొలిగించారు.విష్ణుపురి కాలనీ నాలాలో కొంత మంది తమ ఇష్టాను సారంగా పరుపులు, చాపలు ఇతర సామాగ్రి పార వేయడంతో కొన్ని ఇళ్లలోకి నీరు చేరిం ది. హైడ్రా సిబ్బందిని రప్పించి ఈ సమస్యను పరిష్కరించారు. ఎస్ పీనగర్ లో కార్పొరేటర్ శ్రవణ్ తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యల వల్ల, గతంలో చిన్న వర్షానికి ఇళ్లలోకి నీరు వచ్చే తమ కాలనీలో ఈ సారి ఎక్కడ పెద్ద ఇబ్బందులు ఎదురు కాలేదని రాజు అనే స్థానిక యువకుడు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ రాజు, ఎస్ఎఫ్ ఏ గిరి, కాలనీ మాజీ అధ్యక్షులు వి.వి.గిరి, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఐక్యతకు స్ఫూర్తిగా నిలుస్తాయి

## - ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : గురువారం సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో ఆలిండియా జ్యువెలరీ హ్యాండ్ మేడ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే ఫుట్ బాల్, క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే క్రీడా పోటీల సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న బెంగాలీ సమాజ్ ప్రజలు అంతా ఒకచోట కలుసుకోవడం చాలా సంతోషదాయకం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను క్రీడాకారులు వేదికగా చేసుకొని తమ ప్రతిభను చాటాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, రాంగోపాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మహేష్ యాదవ్, చంద్ర ప్రకాష్, మహేందర్, నిర్వాహకులు అబుల్, సమీర్, తాహెర్, మైదుల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి యువత వెన్నెముక లాంటివారు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు




హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : దేశానికి యువత వెన్నెముక లాంటి వారని ,మోడీ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో,అభ్యున్నతిలో భాగస్వామ్యం కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా మియాపూర్ డివిజన్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్ రక్తదానం చేశారు.ఈ రక్తదాన శిబిరానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు,ఎమ్మెల్సీ అంజిరెడ్డి రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ సేవా పక్షంలో భాగంగా పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నియోజకవర్గ నాయకులను అభినందించారు,మోదీ గొప్ప నాయకులు మాత్రమే కాదు దేశ ప్రజలందరికీ ఒక మార్గదర్శి,దేశ ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు, తీసుకొచ్చిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు, ఈ సందర్భంగా రక్తదానం చేస్తున్న యువతను అభినందిస్తూ, యువత అన్ని రంగాల్లో రాణించాలని, దేశానికి యువత వెన్నెముక లాంటి వారని ,మోడీ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో,అభ్యున్నతిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్, పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి,రవీందర్ రావు, నరేష్, రాఘవేంద్రరావు, వసంత్ యాదవ్, స్రవంతి అనిల్ గౌడ్, కృష్ణంరాజు ,దుర్గాప్రసాద్, మాణిక్ రావు, పట్టాభిరామ్ సేవా పక్షం కన్వీనర్స్, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా యువమోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో టాస్క్ ఓపెన్ స్కూల్ సోసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే టెన్త్-ఇంటర్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి-అదనపు కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో టాస్క్ ఓపెన్ స్కూల్స్ సోసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే టెన్త్,ఇంటర్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి,తెలంగాణ ఓపెన్ స్కూలింగ్ సోసైటీ, ఎస్.ఎస్.సి.,ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. థియరీ పరీక్షలు ఈనెల 22వ తేదినుంచి సెప్టెంబరు,28వ తేది వరకు రెండు సెషన్లలో (ఉదయం 9.00-1200,మధ్యాహ్నం 2.30 గంటలనుంచి 5.30) నిర్వహించబడతాయని ఆయన చెప్పారు. జిల్లానుంచి మొత్తం 6,540 మంది విద్యార్థులు,22 కేంద్రాల్లో పరీక్షలకు హాజరు కానున్నారని, వీరిలో 3,569 మంది ఎస్.ఎస్.సి. విద్యార్థులు 12 కేంద్రాల్లో ,2,971 ఇంటర్మీడియేట్ విద్యార్థులు 10 కేంద్రాల్లో హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు అక్టోబర్ నెల 6వ తేదినుంచి 13వ తేదివరకు కాచిగూడ గవర్నమెంట్ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించబడతాయన్నారు. విభాగాలవారిగా ఏర్పాట్లను సమీక్షించి, పరీక్షలు సజావుగా జరిగేలా దిశా,నిర్దేశం చేశారు. పోలీస్ శాఖ అన్ని కేంద్రాల్లో శాంతిభద్రతలను చేపట్టాలని, పరీక్ష పత్రాల రవాణా పోలీసు బందోబస్తు చేపట్టాలని, కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లవద్ద బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో ట్రాఫిక్ దృష్ట్యా విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు సమయానికి ముందుగా చేరుకోవాలని, మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ ప్రతి కేంద్రానికి ఒక ఏ.ఎన్.ఎం.ను నియమించి ఫస్ట్ ఏయిడ్ కిట్‌లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ శాఖ అన్ని కేంద్రాల్లో నిరంతర విద్యుత్‌ను సరఫరా ఉండేలా చూడాలని, జలమండలి అధికారులు త్రాగునీటి సరఫరాను నిరంతరం ఉండేలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆర్టీసి అధకారులు అన్ని పరీక్ష కేంద్రాల మార్గాల్లో బస్సులు నడపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారిణి ఆర్. రోహిణి,అడిషనల్ డి.సి.పి. ట్రాఫిక్ రాందాస్ తేజావత్‌తోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

### నూతన విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గంలోని లింగోజిగూడ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం ధ్వంసం చేసిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో గురువారం మరోమారు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంఘటన స్థలానికి విచ్చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహం ధ్వంసం చేసిన వారిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేయడం జరిగింది అని అన్నారు.అలాగే దళిత సంఘ సభ్యుల విజ్ఞప్తి మేరకు త్వరితగతిన నూతన విగ్రహాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఈ రోజు అట్టి స్థలంలో నూతన విగ్రహాల ఎర్పాటు కోసం శంకుస్థాపన చేయడం జరిగింది.నా యొక్క సంపూర్ణ మద్దతు ఎప్పుడు మీకు ఉంటుంది అని హామీ ఇచ్చారు.అలాగే మళ్ళీ మళ్ళీ ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలి అంటే ప్రతి ఒక్క మహనీయులు విగ్రహాల వద్ద తప్పనిసరిగా సీ.సీ.కెమెరాలు ఎర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో లింగోజిగూడా డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,మాజీ అధ్యక్షులు తిలక్ రావు,దళిత సంఘాల నాయకులు పార్శపు శ్రీధర్,వెంకట్ రమణ,రాంబాబు, దేవరాజ్, వెంకటేశ్,వెంకటేశ్వరరావు,శ్రీనివాస్,నర్సింగ్ రావు,గోపినాద్,ఆనంద్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## షర్ఫోద్దీన్ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలి

### -మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

అమీర్ పేట,మేజర్ న్యూస్:బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బల్కంపేట రైల్వే బ్రిడ్జి కింద నీటిలో మునిగి మృతి చెందిన షర్ఫోద్దీన్ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.ముషీరాబాద్ కు చెందిన షర్ఫోద్దీన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.స్థానికుల కథనం ప్రకారం,ట్రాఫిక్ పోలీసులు చలానాలు వేస్తున్నారని,దాని నుంచి తప్పించుకునే ప్రయత్నంలో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.అంతేకాకుండా బ్రిడ్జి కింద సరైన లైటింగ్ లేకపోవడం కూడా ప్రమాదానికి ఒక కారణమని స్థానికులు వివరించారు.దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,లైట్లు,స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని తలసాని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన తలసాని శ్రీనివాస్ యాదవ్ షర్ఫోద్దీన్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని,బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని అన్నారు.జీహెచ్ఎంసీ కమిషనర్‌తో మాట్లాడి ఆర్థిక సహాయం మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతి వర్షానికి బ్రిడ్జి కింద నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,నీరు నిలవకుండా సమీపంలోని నాలాలోకి మళ్ళించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉన్నామని ప్రకటనలు చేస్తున్నప్పటికీ,ఆచరణలో మాత్రం అవి కనిపించడం లేదని తలసాని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ అసమర్థత వల్లే ఇలాంటి ప్రమాదాలు



జరుగుతున్నాయని ఆయన విమర్శించారు.నాలాల్లో పూడిక తీత పనులు చేస్తున్నామని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని అన్నారు.మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే ఉందని,ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని,లేదంటే స్వయంగా పర్యటించి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు.మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,జీహెచ్ఎంసీ అధికారులు,స్థానిక నాయకులు కొలను బాల్ రెడ్డి,హన్మంత రావు,ప్రవీణ్ రెడ్డి,ఖలీల్,నామన సంతోష్ కుమార్,శ్రీహరి,

## మాజీ ఎంపీ డా.రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు,నాయకులు



మియాపూర్,మేజర్ న్యూస్ : చేవెళ్ల మాజీ ఎంపీ డా. గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ అరెకపూడి గాంధీ గురువారం రాగం నాగేందర్ యాదవ్ , నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో రంజిత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి డా.రంజిత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆఫ్జల్‌సాగర్‌లో వరదనీటిలో కొట్టుకుపోయిన మామ -అల్లుళ్లలో అర్జున్ శవానికి నల్గొండలో పోస్టుమార్టం నిర్వహించిన డాక్టర్లు







అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మల్లేపల్లిలోని ఆఫ్జల్‌సాగర్‌కు చెందిన అర్జున్ -రాంఅనే మామ,అల్లుళ్ళు గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి, వరదనీటి ప్రవాహానికి నాలాలోపడి కొట్టుకుపోయిన విషయం అందరికి తెలిసిందే. అయితే వరదనీటి ప్రవాహానికి నాలాలో పడి మృతి చెందిన మామ -అల్లుళ్ళకోసం జిల్లా అధికార యంత్రం ఏంత వెతికిన వారి జాడ కానరాలేదు. ఏట్టకేలకు ఇద్దరిలో అర్జున్ అనే వ్యక్తి శవం నల్గొండ జిల్లాలో లభ్యం కావడంతో, మృతదేహానికి రామంతపూర్ మార్చ్యురిలో పోస్టుమార్టం నిర్వహించినట్లు స్థానికులద్వారా తెలిసింది.

## గుర్తు తెలియని సుమారు 50ఏళ్ళలోపు వ్యక్తి మృతదేహన్ని స్వాధీనం చేసుకున్న గోషామహల్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ పోలీసులు ఓ గుర్తు తెలియని 45నుంచి 50 ఏళ్ళలోపు వ్యక్తి మృదేహాన్ని స్వాధీనం చేసుకుని,పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురీకి తరలించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎస్.ఐ. అరుణోదయ్ తెలిపిన వివరాల ప్రకారం....ఈనెల 5వ తేదిన సాయంత్రం ఆరు గంటల సమయంలో బేగంబజార్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలోగల గోవర్ధన్ కిరాణ డ్రై ఫ్రూట్స్‌వద్ద సుమారు 45నుంచి 50 ఏళ్ళలోపు గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తమ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకు,మృతదేహానికి అక్కడే పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించినట్లు ఎస్.ఐ. అరుణోదయ్ తెలిపారు. మృతుడు 5అడుగుల రెండు అంగుళాల ఏత్తు,నల్లని వెంట్రుకలు,ఛామన ఛాయ రంగు,గ్రే కలర్ టి షర్ట్,నికే లోగో బ్లాక్ ప్యాంట్ ధరించినట్లు,చనిపోయినప్పుడు మృతుడి కళ్లు,నోరు తెరిచిఉందని,మృతుడు ఫ్రెంచి తరహాలో గడ్డం ఉందని, మృతుడి ఆచూకి సంబంధించిన కుటుంబీకులు,సంబంధితులు ఏవరైనా ఉంటే,పూర్తి వివరాలకు తమ పోలీస్ స్టేషన్‌ను లేదా ఫోన్ 8712572050 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఎస్.ఐ. అరుణోదయ్ కోరారు. కేసు నమోదు చేసుకుని గోషామహల్ పోలీసులు ధర్యాప్తు చేసుకున్నారు.

## రాబోవు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వాహకులు జరుపుకోవాలి-ఇన్‌స్పెక్టర్ నునావత్ రవి





అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః ఈనెల 22వ తేదినుంచి ప్రారంభంఅయ్యే శ్రీదుర్గామాత నవరాత్రి ఉత్సవాలను మండపాల నిర్వాహకులు శ్రద్ధ భక్తితో,శాంతియుతంగా,ప్రశాంత వాతావరణంలో జరుపుకుని,అందరికి ఆదర్శంగా నిలవాలని ఆఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ నునావత్ రవి కోరారు. ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఆయన ప్రత్యేకంగా "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ రాబోవు శ్రీదుర్గామాత నవరాత్రి ఉత్సవాలను మండపాల నిర్వాహకులు స్థానికంగా రాకపోకలకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా మండపాలను ఏర్పాటు చేసుకుని,విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు తగిన సహకారం అందించాలన్నారు. మండపాలవద్ద నిర్వాహకులు నిత్యం అప్రమత్తంగా ఉండి, రాత్రిపూట మండపంలోనే నిద్రపోవాలని,మండపాలవద్ద విద్యుత్ వైర్లను ఏప్పటికప్పుడు పరీక్షిస్తుండాలని ఆయన సూచించారు. అమ్మవారి మండపంవద్ద కేవలం భక్తి,ధార్మిక వాతావరణం ఉండేవిధంగా మండపాల నిర్వాహకులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను స్థానికులు,మండపాల నిర్వాహకులు భక్తియుతంగా,మండపాలవద్ద కేవలం అమ్మవారి భక్తి గీతాలను పెట్టాలని, డి.జె.లకు ఏమాత్రం అనుమతిలేదని, ఏవరైనా మండపాలవద్ద డి.జె.లను వినియోగిస్తే, మండపాల నిర్వాహకులమీద, డి.జె. యాజమానిమీదకూడ కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అమ్మవారి మండపాలవద్ద ఏట్టి పరిస్థితుల్లోను డి.జె.లకు ఏమాత్రం అనుమతిలేదని, మండపాల నిర్వాహకులు ఈ విషయాన్ని పూర్తిగా గమనించాలని,అమ్మవారి విగ్రహాల నిమజ్జనంలోకూడ కేవలం భక్తి వాతావరణం ఉండాలని, విచ్చలవిడిగా చిందులు తొక్కుతూ,రాకపోకలకు ఇబ్బంది కలిగించేవారిపట్ల కఠినంగా వ్యవహారిస్తామని ఇన్‌స్పెక్టర్ నునావత్ రవి హెచ్చరించారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో జరుపుకుని,అందరికి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే గాంధీ

## శేరిలింగంపల్లిలోని డివిజన్‌లలో ముంపు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని,అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ప్రజలకు సూచించారు. బుధవారం కురిసిన భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గురువారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్, మసీదు బండ ప్రభు పాద లే ఔట్, సుదర్శన్ నగర్ కాలనీలలో,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ పార్క్ కాలనీలో,చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్, %ాజీ=% రోడ్డు, శాంతి నగర్ కాలనీలో,హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ ఫేస్ 1 కాలనీలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, పలు శాఖల సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వారు తెలియజేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వర్షం వల్ల తడిసిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలను తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇంట్లో ఉండే విద్యుత్ పరికరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వయోవృద్ధులు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీఈ లు శ్రీదేవి, ఆనంద్, ఏఈలు భాస్కర్, రషీద్, ప్రతాప్ నాయకులు గౌతమ్ గౌడ్, దాత్రినాథ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్,సాదిక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో వర్షాలు భారీగా కురుస్తున్నందున ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి -రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: హైదరాబాద్ నగరంలో మరోసారి భారీ వర్షం కురుస్తుండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అన్ని బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,అత్యవసర పరిస్థితులు నెలకుంటే హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా హెల్ప్ లైన్ 040-21111111 అనే నెంబర్‌కు తగిన సమాచారం అందజేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా బల్దియా,హైడ్రా, పోలీస్, విద్యుత్,వివిధ విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. మూడు రోజుల్లో పడవల్సిన వర్షం కేవలం 30 నిమిషాల్లోనే అత్యధికంగా వర్షం కురిసి,కుంభ వృష్టిగా పడుతుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని,అత్యవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇళ్ళల్లోనుంచి బయటికి రావాలని ఆయన కోరారు. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ళలోకి వరదనీరు చేరుతున్న ప్రాంతాల్లో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆయన సూచించారు. ఏన్డీఆర్ఎఫ్.,ఎస్డీఆర్ బృందాలు ఏక్కడ ఇబ్బందులు ఉన్న వెంటనే స్పందించాలని,మ్యాన్‌హోల్‌వద్ద జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, బల్దియా సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచిఉంటే,సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ హెల్ప్ లైన్ నెం.9063423979,బల్దియా హెల్ప్ లైన్ నెం. 040-21111111లకు ఫోన్ కాల్ చేసి,సమస్యలు తెలపాలని, అన్ని బృందాలు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర మంత్రి తెలిపారు.

# పార్క్‌ను ప్రజా అవసరాల కోసం వినియోగించండి : పాలబిందెల శ్రీనివాస్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఖరీదయిన పార్కు స్థలాన్ని కబ్జాకు గురి కాకుండ కాపాడి, ప్రజా అవసరాల కోసం వినియోగించాలని పాలభిందెల శ్రీనివాస్ కోరారు. గురువారం ఇందిరమ్మ పేస్ 3లోని పార్క్ స్థలాన్ని అభివృద్ధి చేయాలనీ అందులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలనీ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ జయ్ రాజ్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ స్థలం కబ్జాకు గురి కాకుండా ప్రజలకు ఉపయోగపడే విదంగా ఓపెన్ జీమ్ ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశి యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల భక్తిశ్రద్ధల మధ్య ముగిసిన..

# హజ్రత్ సయ్యద్ మోయినుద్దీన్ ఖాద్రీ బాగ్దాది రహ్మతల్లాహి ఉర్సు




చార్మినార్, మేజర్ న్యూస్: హజ్రత్ సయ్యద్ మోయినుద్దీన్ ఖాద్రీ బాగ్దాది రహ్మతల్లాహి ఉర్సు మహోత్సవం ఈ నెల 17 ప్రారంభమై 18వ తేదీన అనగా గురువారం నాడు ముగిసింది. భక్తుల భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ఉర్సు ముగిసిందని దర్గా ముత్తవలిలు జానషిన్ మహమ్మద్ హాఫీజుల్లా షరీఫ్ ఖాద్రీ, నాయబ్ జానషిన్ సమీవుల్లా షరీఫ్ ఖాద్రీ తెలిపారు. జహనూమాలోని ఆస్తాన ఔలియాలోని దర్గా ప్రాంతంలో ఈ ఉర్సు మహోత్సవం ప్రారంభమైంది. సెప్టెంబర్ 17వ తేదీన అనగా బుధవారంనాడు సందల్ కార్యక్రమం ప్రారంభమైంది. జహనూమాలోని ఆస్తాన ఔలియాలోని ప్రాంతంలోని దర్గాలో హజ్రత్ సయ్యద్ మోయినుద్దీన్ ఖాద్రీ బాగ్దాది రహ్మతల్లాహి, హజ్రత్ సయ్యద్ జమాలుద్దీన్ ఖాద్రీ బాగ్దాది రహ్మతల్లాహి కోలువైవున్నారు. వీరిలో ఒకరైన హజ్రత్ సయ్యద్ మోయినుద్దీన్ ఖాద్రీ బాగ్దాది రహ్మతల్లాహి ఉర్సు ఈ నెల 17వ తేదీన ప్రారంభమైన 18వ తేదీ వరకు రెండు రోజుల పాటు జరిగిందని ముత్తవలిలు వెల్లడించారు. ఈ ఉర్సులో భాగంగా బుధవారంనాడు గంధం కార్యక్రమం మిస్రీగంజ్ లోని హజ్రత్ సూఫీ షా మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ రాజ్ రహ్మతుల్లాహి దర్గా నుంచి మగ్రీబ్ నమాజ్ అనంతరం బయలుదేరి జహనూమాలోని ఆస్తాన ఔలియాలోని దర్గాకు చేరుకుంది. గురువారంనాడు చీరాగ్ కార్యక్రమం కూడా ఘనంగా జరిగిందని ముత్తవలిలు జానషిన్ మహమ్మద్ హాఫీజుల్లా షరీఫ్ ఖాద్రీ, నాయబ్ జానషిన్ సమీవుల్లా షరీఫ్ ఖాద్రీ తెలిపారు.

# రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్‌గా గోవింద్ రాఠి నియమాకం



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌: రామాయణ్ మేళా 53వ చీఫ్ కన్వీనర్‌గా గోవింద్ రాఠి నియమితులయ్యారు. రాజస్తాని ప్రగతి సమాజ్ అధ్యక్షులు కమల్ నారాయణ్ అగర్వాల్ అధ్యక్షతన సుల్తాన్‌బజార్‌లోని సమాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 53వ రామాయణ్ మేళాకు ఎన్నికను నిర్వహించారు. ఈ ఎన్నికలో గోవింద్ రాఠిని మేళా చీఫ్ కన్వీనర్‌గా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గోవింద్ రాఠి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా తాను మేళాకు కన్వీనర్‌గా వ్యవహారిస్తూ రామాయణ్ మేళాను ప్రతి ఏటా విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈసారికూడా మేళానును విజయవంతంగా నిర్వహించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడతానన్నారు. సమాజ్ అధ్యక్షులు కమల్ నారాయణ్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి ఏటా దసరా నవరాత్రి ఉత్సవాలను నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో భారీ ఏత్తున నిర్వహించేందుకు తగిన సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.



చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో హైదరాబాద్‌ను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సన్మానించిన తెలుగు ఫిలిం ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ఫెడరేషన్ కార్యదర్శి అమ్మిరాజు, జనరల్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్



రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో సినీ పెద్దల సమావేశం అనంతరం మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు సినీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్సులు కేడీ రాజు, వెల్లంకి శ్రీనివాస్ రావు.
**మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# ఉత్తమ విద్యార్థి పురస్కారం అందుకున్న దేదీప్య



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతి సంవత్సరం భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థి పురస్కారంలో భాగంగా ఈ సంవత్సరం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని దీనబందు కాలనీ కాకతీయ హై స్కూల్ నుండి పదవతరగతి అభ్యసిస్తున్న డి. దేదీప్యను ఉత్తమ విద్యార్థినిగా ఎన్నుకున్నారు. అనంతరం కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు మాట్లాడుతూ విద్యార్థిని దేదీప్య ఎంతో శ్రద్ధతో చదివి ఉత్తమ విద్యార్థిగా ఎంపికవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఇలానే మన స్కూల్ ప్రతీ విద్యార్థి శ్రద్ధతో చదివి ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగి తల్లితండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి మంచిపేరు తేవలన్నారు. ఇలాంటి పురస్కారాలు మరెన్నో సాధించాలని అన్నారు. విద్యార్థిని తల్లి నాగమణి మాట్లాడుతూ వారి కుమార్తె దేదీప్యకు ఉత్తమ విద్యార్థి అవార్డు రావడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా కాకతీయ హై స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే. ఎస్.యెన్. మూర్తి వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్వరి, స్కూల్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మేరీ, ఆనంద్, మద్దిలేటి, సింధూర్ ప్రభానంద్, ఆఫీస్ స్టాఫ్, కవిత, దుర్గ భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.